



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 3 సంచిక: 167 పేజీలు - 08

శనివారం, సెప్టెంబర్ 9, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## అనుకున్నది ఒక్కటి..
# అవుతున్నది మరొకటి.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేసీఆర్ ఒకటి తలిస్తే మరొకటి జరుగుతోందా.? అందుకే ఆయన మౌనాన్ని ఆశ్రయించారా.? టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావించిన కేసీఆర్‌కు కేంద్రంలో రోజురోజుకూ మారుతున్న రాజకీయ సమీకరణాలు సరైన మార్గం లేకుండా చేస్తున్నాయా? అంటే ఔను అనే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మరోవైపు రాష్ట్రంలో కూడా ప్రతిపక్ష కాంగ్రెస్ బలం పుంజుకుంటుండడం బీఆర్ఎస్ సిటింగ్ ఎమ్మెల్యేలు, అభ్యర్థులుగా ఎంపికైన వారికి సమస్యగా మారుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం గతంలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ఎప్పుడు అందిస్తారంటూ జనంతోపాటు ప్రతిపక్షాలు నిత్యం ప్రశ్నిస్తున్నాయి.

ఈ విమర్శలను తిప్పికొట్టడం, ఎన్నికలు జరిగేదాకా అనుచర వర్గాలను వెన్నంటే ఉండేలా చూసుకోవడం వారికి సవాలుగా మారింది. ఈ విషయాన్ని అధినేతకు చెప్పలేక, నియోజకవర్గాల్లో ఎలా ముందుకు వెళ్లాలో అర్థం కాక వారు సతమతమవుతున్నారు. మరోవైపు అభ్యర్థిత్వం దక్కని ఎమ్మెల్యేలు తమ భవిష్యత్తు ఏంటని ఆందోళన చెందుతున్నారు.

### వేగంగా ప్రతిపక్షాల చర్యలు..

ప్రతిపక్షాల కంటే ముందుగానే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటిస్తే ఇబ్బందులు ఉండవని భావించిన బీఆర్ఎస్ కు ఊహించని స్థాయిలో అసంతృప్తుల సెగ తగులుతోంది. మరోపక్క, అసంతృప్తులను తమ పార్టీల్లో చేర్చుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ దిశగా అధికార పార్టీ అంచనాలకు అందకుండా పావులు కదుపుతున్నాయి. దీంతో ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించి తప్పు చేశామా.? అని బీఆర్ఎస్

6లో

## జీ20 సదస్సును నిర్వహించడం
# సంతోషంగా ఉంది

### - ఉత్పాదక చర్చల కోసం ఎదురుచూస్తున్నాను



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జీ20 సదస్సు కోసం భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లను చేసింది. ఢిల్లీలో ఈ నెల 9, 10 తేదీల్లో జీ20 సదస్సు జరగనుంది. అయితే మరికొన్ని గంటల్లో జీ20 సమావేశాలు ప్రారంభం కానున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్(ట్విట్టర్) వేదికగా ఓ సందేశాన్ని పోస్టు చేశారు. న్యూఢిల్లీలోని ఐకానిక్ భారత్ మండపంలో 2023 సెప్టెంబర్ 9,10 తేదీల్లో 18వ జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారతదేశం సంతోషంగా ఉందని తెలిపారు. జీ20 సదస్సు భారత్‌లో జరగడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. రాబోయే రెండు రోజుల్లో ప్రపంచ నాయకులతో ఉత్పాదక చర్చల కోసం తాను ఎదురుచూస్తున్నానని తెలిపారు. న్యూఢిల్లీ జీ20 సదస్సు మానవ-కేంద్రీకృత, సమ్మిళిత అభివృద్ధిలో కొత్త మార్గాన్ని నిర్దేశిస్తుందని తన గట్టి నమ్మకం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "మన సాంస్కృతిక నైతికతతో పాతుకుపోయిన భారతదేశం జీ20 ప్రెసిడెన్సీ థీమ్ 'వసుధైవ

6లో

## ఊహించని
# పరిణామం

- ఢిల్లీ లిక్కర్ స్కాంలో అప్రూవర్‌గా వైసీపీ ఎంపీ
- చర్చనీయాంశంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు
- దూకుడు చూపిస్తున్న ఈడీ

6లో



# నన్ను కట్టడి చేయలేరు

## కేసీఆర్‌ను చూసి నేర్చుకున్నా

- తెలంగాణ గవర్నర్ తమిళిసై కీలక వ్యాఖ్యలు
- సీఎం కేసీఆర్‌ను కొనియాడిన తమిళిసై
- తన దారి తనదేనని గవర్నర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ గవర్నర్‌గా నాలుగేళ్ల కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్‌భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్‌గా తనపై రాష్ట్ర ప్రజలు చూపించిన ప్రేమ, అభిమానానికి తమిళిసై కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో

6లో

## 'గడప గడపకూ' కార్యక్రమం
# ముగింపునకు వేళాయె.?

### - ఆ రోజునే స్పష్టత.?

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ముగింపుపై ఒక స్పష్టత ఇవ్వనున్నారు. అలాగే రాబోయే ఎన్నికల కోసం పార్టీ తరఫున చేపట్టబోయే కొత్త కార్యక్రమంపై ప్రకన చేసేందుకు ఎమ్మెల్యేలు, నియోజక వర్గ బాధ్యులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈనెల 11వ తేదీన రాత్రి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లండన్ నుంచి తిరిగి రాష్ట్రానికి రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ఎమ్మెల్యేలు, ఇంఛార్జీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. అయితే

6లో




# పల్లాపై కేటీఆర్ గుస్సా

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపైన కేటీఆర్ ఆగ్రహం
- ఫోన్ చేసి మరీ అసహనం వ్యక్తం చేసిన కేటీఆర్
- జనగామ టికెట్ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అందులోనూ అధికార పార్టీలో అసంతృప్తులు తీసుకుంటున్న నిర్ణయాలతో సమీకరణాలు రోజు రోజుకు మారిపోతున్నాయి. అందరికంటే ముందుగానే బీఆర్ఎస్

6లో

# బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే

### - ఒకరికొకరు సహకరించుకుంటారన్న రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. అధికార పార్టీకి నువ్వు బీ టీమ్ అంటే నువ్వు బీ టీమ్ అంటూ ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా ఈ పంచాయతీ నడుస్తోంది. బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ అంటూ కాంగ్రెస్ ఆరోపిస్తే కాదు కాదు బీఆర్ఎస్‌కు కాంగ్రెస్సే బీటీమ్ అంటూ బీజేపీ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. తాజాగా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మరోసారి బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అంటూ కౌంటర్ ఎటాక్ చేశారు. అందుకు టికెట్ పంపిణీని ఉదాహరణగా చూపుతున్నారు టీపీసీసీ చీఫ్. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో బీఆర్ఎస్‌తో కొట్లాడే వారికి బీజేపీ పదవులు ఇవ్వలేదని కొత్త వాదన తెరపైకి తెచ్చారు రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ ఒకరికొకకు సహకరించుకుంటున్నారనే దానికి ఇదే ఉదాహరణ అని చెప్తున్నారు. ఆర్మూర్‌లోనే కాదు ఈ పరిస్థితి రాష్ట్రమంతా ఉందని అంటున్నారు. బీజేపీ కేసీఆర్ దోపీడీని బలపరుస్తోందని విమర్శించారు రేవంత్‌రెడ్డి. ఒకరికొకకు సహకరించకపోతే రాష్ట్రాన్ని

6లో

## రెండు నియోజకవర్గాలకు
# టీడీపీ కొత్త ఇంఛార్జ్‌లు

### - మాజీ మంత్రిపై పోటీకి రిటైర్డ్ ఐఏఎస్

అమరావతి (ప్రశ్న న్యూస్) టీడీపీ రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంఛార్జ్‌లను నియమించింది. కడపతో పాటూ గుంటూరు జిల్లా ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంఛార్జ్‌లను నియమించినట్లు ఏపీ టీడీపీ అధ్యక్షుడు ప్రకటన విడుదల చేశారు. కడప అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జ్‌గా రెడ్డప్పగారి మాధవీ గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంఛార్జ్‌గా రిటైర్డ్ ఐఏఎస్ బి.రామాంజనేయులును నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గుంటూరు పార్లమెంట్ ప్రత్తిపాటు (ఎస్సీ)

6లో

## మోదీ - జో బైడెన్
# ముఖాముఖి భేటీ

### - హెచ్1 బీ విసాపై కీలక నిర్ణయం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రపంచ దేశాల్లో అత్యున్నత భేటీల్లో ఒకటిగా భావించే జీ20 సమ్మిట్‌కు సర్వం సిద్ధమైంది. శని, ఆదివారాల్లో ఈ సమ్మిట్ జరగబోతోంది. దీని కోసం ఢిల్లీ ముస్తాబైంది. ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో ఈ శిఖరాగ్ర సదస్సు ఏర్పాటైంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని ప్రఖ్యాత కట్టడాలన్నింటినీ మువ్వన్నెల వెలుగులతో అలంకరించారు. జీ20లో భారత్ సహా అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ,

6లో




## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఏఐసీసీ సెక్రెటరీ, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్)మంథని మున్సిపల్ లోని ఎస్ ఎల్ బి ఫంక్షన్ హాల్ లో సుంకరి పద్మ-రమేష్ గా రి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసినా రు పోచమ్మ వాడ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ వ్యక్తిగత సహాయకులు బొంగోని సతీష్ కుమార్ గౌడ్ అన్న శ్రీనివాస్ గౌడ్ గారి కొడుకు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసినారు అతని వెంట పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ లో మెడికల్ కళాశాల మంటలు

**కేసీఆర్, హరీష్ రావు దిష్టిబొమ్మ దగ్ధం**
**పాత జిల్లాకు ముందు చేయి కొత్త జిల్లాలకు హారతిపై భగ్గుమన్న**
**టీపిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )కొత్త మెడికల్ కళాశాలల మంజూరు మెదక్ లో మంటలు రేపుతుంది. పాత మెదక్ జిల్లాను కాదని కొత్తగా ఏర్పాటు అయిన కామారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో ఈనెల 15న కొత్త మెడికల్ కళాశాలలో ప్రారంభిస్తామని మంత్రి హరీష్ రావు ప్రకటించడం కొత్త వివాదానికి దారితీస్తుంది. ఈ ఏడాది నుండి మెదక్లో కొత్త మెడికల్ కళాశాల మంజూరు చేస్తామని గత సంవత్సరం అసెంబ్లీలో హరీష్ రావు ప్రకటించారు. అయితే ఈ హామీపై ఇప్పుడు కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఆ పార్టీ నేతలు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మంత్రి హరీష్ రావు దిష్టిబొమ్మను తగలబెట్టారు.





మెదక్ ఎమ్మెల్యే అసమర్ధ వైఖరి వలన మెడికల్ కళాశాల మంజూరులో జాప్యం జరిగిందని తెలంగాణ పిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆరోపించారు. గత సంవత్సరమే మెడికల్ కళాశాల మంజూరు అయిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ కు, హరీష్ రావుకు పాలాభిషేకాలు చేసిన ఎమ్మెల్యే మెదక్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మెదక్ ను నిలువునా ముంచిన హరీష్ రావును అందలమెక్కించి మాట్లాడే ఎమ్మెల్యే సిగ్గుపడాలని ఆయన ఎద్దేవా చేశారు. ఇంత అన్యాయం జరుగుతున్న నోరు మెదపలేని అసమర్ధ ఎమ్మెల్యే రాష్ట్రంలో ఎక్కడా లేదని, ఇది మెదక్ ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, మెదక్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సంతాప్ప, కొండా సంజీవ్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, చిన్న శంకరంపేట్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాడూర్ నవీన్, జాకీర్, బాలరాజ్ గౌడ్, శివకుమార్, కోటిరాజు, కమ్మర్ నాగరాజు, మధుసూదన్, గుణాయాలా రాజు, మధు తారక్, వెంకట్రావు కిషన్, మహేష్, ప్రభాకర్, జాకార్య, గణేష్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం

### బారీగా చేరుతున్న కార్యకర్తలు



మంథని (ప్రశ్న న్యూస్ ) బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. మంథని నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల్లోని కాంగ్రెస్ బీజేపీ శ్రేణులు ఆ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవలి కాలంలో మంథని, ముత్తారం, మల్హర్ మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తాజాగా ముత్తారం మండలం అడవి శ్రీరాం పూర్ గ్రామానికి చెందిన సుమారు 50మంది కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు మరియు మంథని మండలం సూరయ్య పల్లె గ్రామానికి చెందిన సుమారు 30 మంది వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. మంథనిలోని రాజగృహాలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలోచేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈసందర్భంగా స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాబీజెండా ఎగురడం, ఖాయమని వారు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి**
**సీఎంఆర్ఎఫ్ తో ప్రభుత్వం పేదలకు ఆర్థిక భరోసా**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం సీఎంఆర్ఎఫ్ కు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితాలక్ష్మారెడ్డి కి కుల్చారం కు చెందిన శ్రీమతి లునవత్ సునితా సిఫార్సు చేసుకోగా మంజూరైన ?46,000౹00 (నలభై ఆరు వేల రూపాయల చెక్కును) నేడు కొల్చారం జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి కి మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంలో ఉండి అతి కష్టం మీద వైద్యం చేయించుకున్న మరియు చేయించుకుంటున్న వారికి ఆర్థిక సహాయంతో భరోసా అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించిన మంచి సదవకాశమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందిస్తున్నారని, అత్యవసర సందర్భాల్లో ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా వైద్యం చేయించుకున్న పేదలకు ప్రభుత్వం చేదోడుగా ఉండాలని సీఎంఆర్ఎఫ్ ను కల్పించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పేదల బతుకులు మార్చాలన్న ఆలోచనతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కొల్చారం జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, కొల్చారం మండలం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ గోదావరి, నియోజకవర్గంలో ని ప్రజా ప్రతినిధులు బారస పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికం వైపు అడుగులు వేయాలే.పెద్దపల్లి

**- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



మంథని (ప్రశ్న న్యూస్ ) భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సహకారంతో నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో చేపట్టిన విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో ఎమ్మెల్యే గండ్ర వెంటరమణారెడ్డితో కలిసి ఆయన పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుందని, స్వామివారి ఆశీస్సులతో మంథని, భూపాలపల్లి ప్రాంత ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఈ సందర్భంగా వేడుకున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజా సేవతో పాటు దైవ కార్యక్రమాలకు సహకారం అందించడం హర్షణీయమని కొనియాడారు. అనంతరం జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను ఆలయ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## సమీకృత కలెక్టరేట్ లోని కార్యాలయాలను పరిశీలించిన

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**సిబ్బంది సమయపాలన పాటించాలి.**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ లోని నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోని వివిధ శాఖల కార్యాలయాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి పరిశీలించారు.కలెక్టరేట్లో ఉన్న అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.కలెక్టరేట్లోని అన్ని శాఖల కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయా శాఖల అధికారులు ఆదేశించారు. వారంలో రెండుసార్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు.కలెక్టరేట్ ఆవరణలోని గార్డెను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వాహనాలను నిర్ణిత ప్రదేశాలలో పార్కింగ్ చేయాలన్నారు.సందర్భంగా కలెక్టరేట్ లోని సెక్యూరిటీ సిబ్బంది, స్వీపర్లు, ప్లంబర్లు, ఎలక్ట్రిషన్లకు యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ ను కలిసిన ప్రభుత్వ విప్ గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) విదేశీ యాత్ర పర్యటన ముగించుకొని స్వదేశానికి చేరుకున్న మంత్రి కేటీఆర్ ను ప్రభుత్వ విప్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శుక్రవారం బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఆయన్ను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల జాబితాలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరును ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముచ్చటగా మూడోసారి శేరిలింగంపల్లి ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలుపొంది ముఖ్యమంత్రి కేసీఆర్ కు కానుకగా ఇస్తామన్నారు.

## నలుగురికి నాలుగు శాలువాలు కప్పి సంఘాన్ని ఏర్పాటు చేయలేరు

**- కాలనీలో 250 కుటుంబాలు ఎన్నికలు కోరుకుంటున్నాయి**
**- తిరుమల మేడోస్ లో ఆదివారం యధావిధిగా ఎన్నికలు జరుగుతాయి**




బోడుప్పల్ (ప్రశ్న న్యూస్) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ తిరుమల మెడోస్ కాలనీలో జరుగుతున్న అరాచకానికి స్వస్తి పలుకుదామని, ఆదివారం ఎన్నికల్లో పాల్గొని కాలనీ అసోసియేషన్ ను ఎన్నుకోవాలని కోరారు ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ శ్యామ్ రావు కమిటీ సభ్యులు బాలరాజు, వినోద్ కుమార్ జయరాజ్ మస్తాన్ అలీ లవ కుమార్ . ఈ సందర్భంగా శుక్రవారం కాలనీ కమ్యూనిటీ హాల్ లో మాట్లాడుతూ కాలనీలో పొలిటికల్ ప్రెషర్ ఏమాత్రం ఉండకూడదని, పొలిటికల్ నాయకులు వాళ్ల పాత్ర కాలనీ బయట చూసుకోవాలని సూచించారు. అవసరమైతే కాలనీ అభివృద్ధికి తోడ్పడాలి తప్ప రాజకీయాలు చేయొద్దని కోరారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన సంఘానికి ఏమాత్రం గుర్తింపు లేదని, తాము మాత్రం పరిగణలోకి తీసుకోలేమని అన్నారు. నలుగురికి నాలుగు శాలువాలు కప్పి అదే సంఘం అంటే ఏమాత్రం ఒప్పుకోమని, వాళ్ళు చేసే హడావిడి కి కాలనీకి ఎటువంటి సంబంధం లేదని అన్నారు. న్యాయబద్ధంగా ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో పాల్గొని ఓటు వేసి కమిటీని ఎన్నుకోవాలి తప్ప, హడావిడిగా చేసే సంఘాలకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, కాలనీలో ఉన్న 280 కుటుంబాల్లో 250 మంది ఎన్నికలు జరపాలని స్వయంగా తమ స్వహస్తాలతో సంతకాలతో ఆమోదయోగం తెలిపారని అన్నారు. ఆదివారం ఉదయం జరిగే కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో రెండు ప్యానల్ సభ్యులు పాల్గొంటారని, అభివృద్ధి కోరుకునే వారికి ఓటు వేసి గెలిపించుకొని, కాలనీ ప్రశాంతత వాతావరణనికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడి శెట్టి వెంకట్, అమరేందర్, కృష్ణ మూర్తి, వెంకట్ స్వామి, రసూల్ బాషా, బాల రాజు, రామన్, నారాయణ గుప్తా, శివ శంకర్, కృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన..!!!

**లైన్స్ క్లబ్ అధ్యక్షుడు అశోక్ కుమార్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )లైన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ స్నేహబంధం ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం లైన్స్ భవన్ లైన్స్ ఐ హాస్పిటల్ దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని ఈ శుక్రవారం నాడు ప్రారంభించడం జరిగింది అన్నదాన కార్యక్రమం ప్రతి శుక్రవారం నిర్వహిస్తాం ఈరోజు అన్నదాత లైన్ మణికొండ రాఘవేందర్ రావు వారి సతీమణి జన్మదినం సందర్భంగా ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని సంవత్సరం పొడవున ప్రతి శుక్రవారం నిర్వహిస్తాము క్లబ్ సభ్యుల జన్మదిన పురస్కరించుకొని ప్రతి శుక్రవారం నిరంతరాయంగా మీ అన్నదాన కార్యక్రమం జరుపబడును ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్, సెక్రెటరీ శ్రీకాంత్ పటేల్, ట్రెజరర్ ఎం జైపాల్ ముదిరాజ్, క్లబ్ సభ్యులు ఆంజనేయులు గౌడ్ రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చూపు టిఆర్ఎస్ వైపు

**-ముచ్చటగా మూడోసారి అధికారం**
**టిఆర్ఎస్ పార్టీదే ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులంతా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శుక్రవారం హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన సుమారు 100 మంది యువకులు ఆ డివిజన్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ కూడా ఆధ్వర్యంలో మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు తెలంగాణలోని ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. అందులో ముఖ్యంగా ఆసరా పింఛన్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, రైతుబంధు రైతు బీమా ఇలా ఎన్నో సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. దీనికి ఆకర్షితులై మిగతా పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో వలసలు పెరుగుతున్నాయి అన్నారు.రానున్న ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ దిశగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని గెలిపించుకొని సీఎం కేసీఆర్ కు కానుక ఇద్దామని బాలింగ్ గౌతమ్ గౌడ్ నాయకులు, కార్యకర్తలకు,పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,వార్డ్ మెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్పి నిరసన

**పిఠాపురం** హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడుతున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన మంత్రి ఉదయనిధి స్టాలిన్ ను దేశ బహిష్కరణ చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకుడు వేంకటేశ్వరరావు భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తమిళనాడు రాష్ట్రానికి చెందిన మంత్రి ఉదయనిధి స్టాలిన్ హిందూధర్మంపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పిఠాపురంలో విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.మంత్రి ఉదయనిధి స్టాలిన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఉదయనిది స్టాలిన్ చిత్రపటాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకుడు వేంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సురేంద్రదత్తు,అరిగెల ప్రసాద్,భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షుడు పసుపులేటి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# ఇండియాను పుట్టిముంచనున్న డీఎంకే

ఉదయనిధి స్టాలిన్... సినిమా నటుడు, నిర్మాత. అంతకు మించి డీఎంకే అధినేత స్టాలిన్ కొడుకు. తమిళనాడులో యువజన సంక్షేమం, క్రీడాభివృద్ధి శాఖ మంత్రి. తండ్రి ముఖ్యమంత్రి అయితే కొడుకు క్యాబినెట్‌లోకి రావడానికి వేరే అర్హతలు అవసరం లేదు. మన తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటివి కొత్త కాదు. ఈ మధ్య అతను దేశవ్యాప్తంగా బాగా పాపులర్ అయ్యాడు. ఈ విషయంలో తండ్రి పాత్ర ఇసుమంతైనా లేదు. సనాతన ధర్మాన్ని పూర్తిగా నిర్మూలించాంటూ వివాదాస్పద వ్యాఖ్యలతో ఆయన ఓవర్ నైట్ నేషనల్ స్టార్ అయిపోయాడు. ఈ అదృష్టం ఎక్కడో నూటికో కోటికో ఒకరికే పడుతుంది ఉదయనిధి ఎంతలా 'ఎదిగి' పోయాడంటే.. కేంద్ర క్యాబినెట్ భేటీలో ప్రధానమంత్రి కూడా స్వయంగా స్పందించేంత. ఇక మరో డీఎంకే నేత రాజా అయితే సనాతన ధర్మాన్ని ఎయిడ్స్ పోల్చాశాడు... వీరద్దిరి వ్యవహారంతో బీజేపీకి తంతే బూరెల బుట్టలో పడినట్టయింది. 'సనాతన' అంశాన్ని వదలొద్దంటూ మోదీ తన మంత్రివర్గ సహచరులకు దిశా నిర్దేశం చేసేంతగా! ఈ విషయంపై ఎంత రచ్చ అయితే భీజేపీకి అంత మంచిది. తమిళనాడులో కూడా 'హిందూ' భావోద్వేగాలను రెచ్చ గొడితే అక్కడ అంత తొందరగా పాగా వేయవచ్చనేది మోదీ అండ్ టీమ్ ప్లాన్. దక్షిణాది కమలం పార్టీకి కొరకరాని కొయ్యగా తయారైంది. ఉన్న కర్ణాటకలో కూడా ఈ మధ్యే అధికారం హరీ అంది. హిందూ ఓట్ల గంపగుత్తగా తమకే పడాలని ఆరెస్సెస్, భాజపా ఆలోచన. కుర్ర స్టాలిన్ వ్యాఖ్యలు కేంద్రంలో అధికార పార్టీకి ఆక్సిజన్ అందించాయి. తమిళనాడు ఓ విచిత్రమైన రాష్ట్రం. అక్కడ పెరియార్, అన్నాల ఆలోచన విధానం ఉంటుంది. అక్కడే పరువు హత్యలు కూడా ఉంటాయి. అక్కడే కుల వివక్ష ఉంటుంది,. నాలుగు దశా బ్దాలుగా డీఎంకే, అన్నా డీఎంకే మాత్రమే అధికారాన్ని పంచుకుంటున్నాయి. వెనువెంటనే రెండో సారి అధికారంలోకి వచ్చిన పార్టీ అన్నా డీఎంకే మాత్రమే. ఆ రెండు సార్లూ ముఖ్యమంత్రులను కోల్పోయిన దురదృష్టం కూడా ఆ పార్టీదే. ఎంజీయార్, జయలలిత వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చి, అధికారంలో ఉండగానే మరణించారు. ఈ ప్రాంతీయ పార్టీల హవాలో కాంగ్రెస్ తన ఉనికిని ఎప్పుడో కోల్పోయింది. భాజపా తమిళనాట జెండా పాతడానికి ఉవ్విళ్ళూరుతోంది ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలపై ఉదయనిధి మరింత దృఢంగా నిలబడ్డారు. ఆయనకు అనుకూలంగా కూడా మరి కొందరు మాట్లాడుతున్నారు. కానీ కాంగ్రెస్ ఈ వివాదం నుంచి తప్పించుకోడానికి ప్రయత్నిస్తోంది. కర్ణాటకలోని కాంగ్రెస్ మంత్రి మాత్రం 'సనాతన ధర్మం' నిర్మూలన వ్యాఖ్యలను సమర్థించారు. ఉత్తరాదికి చెందిన ఓ మఠాధిపతి ఉదయనిధి తల తెచ్చినవాళ్ళకు పదికోట్లు ఇస్తానని చెప్పడం వివాదాస్పదమైంది. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా, అనుకూలంగా సోషల్ మీడియా హోరెత్తుతోంది ఈ రచ్చే భాజపాకు కావాలి. హిందూ ఓట్లు పోలరైజ్ అవ్వాలి. నూరు లక్షల కోట్ల అప్పు, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగిత నుంచి ప్రజల దృష్టిని భావోద్వేగాల వైపు మళ్లించాలి. రాబోయే ఎన్నికల్లో ప్రతి రాష్ట్రంలో భాజపా ఉదయనిధి వ్యాఖ్యలపై మాత్రమే మాట్లాడుతుంది. అక్కడ నుంచి హిందూ ఓట్లను దండుకుంటుంది. దీనివల్ల జూనియర్ స్టాలిన్ కొన్నాళ్లు మీడియా లైమ్‌లైట్‌లో ఉంటాడు. ప్రధానమంత్రి సమావేశాన్ని ఏర్పాటు చేసి నన్ను అనుమతిస్తే, క్యాబినెట్ మంత్రులందరికీ సమాధానాలు ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను. మీరు నిర్ణయించిన తర్వాత 'సనాతన ధర్మం' ఏది అని నేను వివరిస్తాను.' అని రాజా అన్నారు. పుదుచ్చేరిలో మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాజ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సనాతన ధర్మంపై ఉదయనిధి చేసిన వ్యాఖ్యలను సమర్ధించారు. దీనిపై అమిత్ షా లేదా ఇతర బీజేపీ ముఖ్య నేతలు ఎవరైనా తనతో చర్చకు రావాలని సవాల్ విసిరారు.సనాతన ధర్మం ప్రజల మధ్య అసమానతలను ప్రోత్సహించిందని, మహిళల హక్కులను అరికట్టిందని అన్నారు. భర్త మరణిస్తే అతడి చితిపై కూర్చుని భార్య ప్రాణత్యాగం చేసే సతీసహగమనాన్ని సమర్ధించిందని అన్నారు. 'అటువంటి పద్ధతులను పునరుద్ధరించాలనుకుంటున్నారా? మనం అన్ని అసమానతలతో పోరాడాం.. ఈ సనాతన ధర్మాన్ని అంగీకరిస్తే.. మనం పెరియార్ (ద్రవిడ కజగం వ్యవస్థాపకుడు ఈవీ రామసామి), అన్నా (తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి సీఎన్ అన్నాదురై), కలైంజ్ఞర్ (కరుణానిధి) సూచించిన సూత్రాలకు వ్యతిరేకం. ఈ ధర్మాన్ని అంగీకరించడం వల్ల తోటి మానవులకు మనల్ని శత్రువులుగా మారుస్తారు, నేను ఈ ధర్మాన్ని అంగీకరిస్తే నేను మనిషిని కాదు' అని రాజా ఉద్ఘాటించారుకానీ ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి 'ఇండియా' మాత్రం ఇబ్బంది పడుతుంది. ఉదయనిధి వల్ల 'ఇండియా బ్లాక్'కు వచ్చే నెగటివ్ ఓట్ తమిళనాడులోనే కాకుండా దేశమంతా ప్రతిఫలించాలని భాజపా భావిస్తోంది. అదే కనుక జరిగితే... కేంద్రంలో భాజపా గెలుపు నల్లేరు మీద నడకే. అటు తిరిగి.. ఇటు తిరిగి.. ఉదయనిధి స్టాలిన్, మాజీ మంత్రి రాజా 'ఇండియా' పుట్టి ముంచేలా ఉన్నారు.

# సత్ప్రవర్తన నేర్చుకోండి దేవుని లీలలు గుర్తించండి

## సంపాదనలో 10 శాతం దానధర్మాలు అన్నదానాలకు ఖర్చు చేయండి



దేవుడు మనం ఊహించని సంఘటనలు మనకు ఎదురు చేసి, ఆ సంఘటనల నుండి మనకు ఆత్మ జ్ఞానం కలిగేలా చేస్తాడు. కేరళ రాష్ట్రంలో గురువాయూర్ ఊరి ప్రక్కన ఉన్న 'పేరంపాలచ్చేరి' అనే ప్రాంతంలో వృద్ధులైన నలుగురు కృష్ణ భక్తులు జీవిస్తుండేవారు. బాగా వృద్ధాప్యంలో ఉన్న ఆ నలుగురూ పేదరికంలో ఉన్నవారే, పూట గడవడానికి కూడా జరుగుబాటు లేదు. వారికి తెలిసిందల్లా వంట చేయడమే. దొరికితే తినేవారు లేదా కృష్ణ నామస్మరణతోనే కడుపు, మనసు నింపుకునేవారు. అదే ఊరిలో ఒక వేడుక జరుగుతున్నదని, వంట చేయడానికి వంట మనుషులు కావాలనీ వీరికి తెలిసింది. వీరికి ఒంట్లో శక్తి లేకపోయినా కృష్ణుడి మీదే భారం వేసి వంట చేయడానికి సిద్ధమై, ఆ వేడుక జరిగే చోటుకు వెళ్ళారు.లి

ఆ వేడుక నిర్వహించే కార్యక్రమ నిర్వాహకుడు వాళ్ళని చూసి ఆశ్చర్యపోయాడు. నడుము వొంగిపోయి, నిలబడడానికే శక్తిలేని ఈ ముసలివాళ్ళు, వంట చేయడానికి వచ్చారా !!! అనుకున్నాడు. ఎగతాళిగా నవ్వుతూ ఈ వయస్సులో మీరు వంట చేయటానికి వచ్చారే! ఇదేదో చిన్న వేడుక అనుకున్నారేమో. 1000 గుండిగల అన్నం , కూరలు , పప్పు, చారు అన్నిరకాలు చేయాలి , ఈ వయసులో మీరు అంత పని చేయగలరా! ఈ వయస్సులోకూడా మీరు డబ్బు మీద ఆశతో, ఈ పని చేయటానికి వచ్చారా?" అని ఎగతాళిగా అన్నాడు.

కృష్ణుడి భక్తులైన ఆ నలుగురు వృద్ధులు అతని మాటలకు బాధపడి, "ఆ కృష్ణుడి దయ ఉండగా సాధ్యం కానిదేముంటుంది చెప్పండి. మా ప్రయత్నం మేము చేస్తాము, అంతా ఆ కృష్ణుడే చూసుకుంటాడు" అని సమాధానం చెప్పారు.

బానే ఉంది మీరు చెప్పేది, మీ భారం ఆ కృష్ణుడి మీదకు నెట్టేసి, మీరు చేతులు దులుపుకుందాం అనుకుంటున్నారా ఏమిటి? మీ బదులు కృష్ణుడు వచ్చి చేస్తాడా? ఇది మీ శక్తికి మించిన పని మీరు చేయగలరన్న నమ్మకం నాకు కుదరడం లేదు" అన్నాడు.

అయ్యా ఒక్క అవకాశం ఇవ్వండి, మేము ప్రయత్నిస్తాము, ఇది వరకు ఎన్నో సంతర్పణలలో, లక్షల మందికి వంట చేసిన అనుభవం మాకున్నది" అన్నారు.లి

సరే చూస్తాను, తేడా వచ్చిదంటే ముసలివాళ్ళు అని కూడా చూడను జాగ్రత్త" అన్నాడు.

గురువాయూరప్పా ! నీ అనుగ్రహం ఉంటే గడ్డిపోచలతో మదగజాలను కట్టేయచ్చు, దేనినైన సాధించే శక్తి, నీ నామాన్ని ఉచ్చరించగానే కలుగుతుంది ప్రభూ, నీ మీదే భారం వేసాము మమల్ని కాపాడు" అని అనుకుంటూ వారు వారి స్థలానికి వెళ్లిపోయారు.

మరునాడు ఉదయం తెల్లవారుజామున 3 గం.లకు నిద్ర లేచి ప్రక్కనే ఉన్న చెరువులో స్నానానికి వెళ్లారు. అప్పుడు వాళ్లకి అంతకుముందే పరిచయం ఉన్న నాగోరి అనే బాలుడు, ముఖం కడుకుంటూ కనిపించాడు. వాళ్ళు ఆశ్చర్యంతో "నాగోరి! నువ్వు ఎప్పుడు వచ్చావ్ ఇక్కడికి?" అని అడిగారు.

అప్పుడు ఆ బాలుడు "నిన్న రాత్రి మీరు ఇక్కడికి వంట పనికి వచ్చారు అని తెలిసింది, వృద్ధులైన మీకు సహాయం చేయటానికి నేను వచ్చాను" అని అన్నాడు.లి

ఆ నలుగురికి చాలా సంతోషం కలిగింది. అందరూ స్నానాలు ముగించుకొని బయలుదేరారు.

వంట పని మొదలు పెట్టారు. ఆ నలుగురు ఏదో కొంచెం కొంచెం సహాయం చేసారు కానీ, ఆ బాలుడే వంట మొత్తాన్నీ చక చక పూర్తి చేసాడు. ఉదయం 9 గంటల కల్లా వంట మొత్తం పూర్తి చేసి, దేవుడి నైవేద్యం కోసం పొంగల్, పులిహోర , అన్నిరకాల వంటలు సిద్ధం చేసి ఉంచారు.లి

### అందరూ ఆశ్చర్యపోయారు.

వాళ్ళని చూసి ఎగతాళిగా మాట్లాడిన కార్యక్రమ నిర్వాహకుడు కూడా , ఆశ్చర్యపోయి వారి శక్తియుక్తులను తక్కువగా అంచనా వేసి, చులకనగా మాట్లాడినందుకు పశ్చాత్తాప పడి, క్షమాపణలు చెప్పి, నలుగురు కృష్ణ భక్తులకూ ఘనంగా సత్కారం చేసి, పొగిడి ఇవ్వవలసిన దానికన్నా ఎక్కువగానే డబ్బులు ఇచ్చాడు.

వారికి వంట చేయడంలో సహాయం చేసిన నాగోరీ గురించి ఆ కార్యనిర్వాహకునికి తెలియదు. వారికి సత్కారం జరుగుతుండగా "నేను త్వరగా గురువాయూర్ వెళ్ళాలి, నాకోసం అక్కడ ఎంతో మంది వేచి ఉన్నారు" అన్ని చెప్పి, నాగోరీ భోజనం కూడా చేయకుండానే అక్కడినుండి వెళ్ళిపోయాడు.

ఆ నలుగురు భక్తులూ భోజనం చేసి గురువాయూర్ వెళ్లారు. వాళ్ళు ఆ ఆనందంలో, ఎంతో సహాయం చేసిన నాగోరి గురించి పూర్తిగా మర్చిపోయారు. గురువాయూర్ లో దర్శనం చేసుకొని వాళ్ళ నలుగురు వాళ్ళ సొంత ఊరికి వెళ్లిపోయారు.

### ఆ రోజు రాత్రి నలుగురికీ ఒకే కల వచ్చింది.

ఆ కలలో గురువాయూరప్పన్ కనిపించి "భక్తులారా! నాగోరి లాగా వచ్చి మీకు వంట పనిలో సహాయం చేసిన నాకు, కూలి ఇవ్వకుండా వచ్చేసారే, నా చేత పని చేయించుకొని, కూలి ఇవ్వకపోవటం మీకు న్యాయమేనా?" అని అడిగాడు.

ఉలిక్కిపడి లేచి ఒకరినొకరు చూసుకున్నారు. ఆశ్చర్యం! అందరికీ ఒకే కల వచ్చింది, అది కలా? కాదు!! అందరికీ ఒకే దివ్య దర్శనం, సందేశం లభించాయి. వెంటనే అందరూ ఆనందబాష్పాలు రాలుస్తూ , గురువాయురప్పని కీర్తిస్తూ, జరిగిన లీలను అందరికీ వివరిస్తూ తన్మయత్వంలో గురువాయూర్ చేరి, స్వామి వారికి కూలీగా తమకు వచ్చిన దానిలో ఒక భాగాన్ని సమర్పించారు.లి

ఆ సంఘటన మూలంగా ఇప్పటికి కూడా 1000 గుండిగల నైవేద్యం చేసి గురువాయూరప్పన్ కి పూజలు చేస్తున్నారు. ఆ సమయంలో వంట చేసే కూలీలు, వారికి వచ్చిన కూలిడబ్బులో ఒక వంతు దేవుడికి నేటికీ సమర్పిస్తున్నారు.

హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరే రామ హరే రామ రామ రామ హరే హరే

# 500 ఎకరాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద గుడి



ప్రపంచంలోనే అన్నింటికన్నా పెద్ద హిందూ దేవాలయం "ఆంగ్ కోర్ వాట్" కాంబోడియాలో ఉంది. రకరకాల వలసలలో భాగంగా అక్కడ కొన్ని సంవత్సరాల పాటు హిందూ రాజుల పాలన కూడా సాగింది. ఆ టైంలోనే 'ఖ్మేర్' వంశానికి చెందిన 'రెండవ సూర్య వర్మ' అనే రాజు ఈ ఆలయాన్ని కట్టాడట. ఆ తర్వాత బౌద్ధ మతం పెరిగిపోవటంతో అక్కడ బౌద్ధారామాలు, ఆలయాలు వచ్చాయి. అసలు అంటేనే దేవాలయాల నగరం అని అర్థం. కులేన్ పర్వతాల కింద కట్టిన ఈ దేవాలయం ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ దేవాలయంగా చెప్తారు. అయితే ఇప్పుడు ఇది బౌద్ధ దేవాలయం. మొదట్లో లోకల్స్ అయిన గిరిజన రాజులే ఉన్నా తర్వాత చైనా, భారత దేశం నుంచి వలన



వెళ్లిన రాజులు ఆ దేశాన్ని ఆక్రమించారు. క్రీస్తు శకం 1113 సంవత్సరం నుంచి 1150 సంవత్సరాల మధ్య దీనిని కట్టారు అని హిస్టారియన్లు చెబుతున్నారు.

500 ఎకరాల్లో 213 అడుగుల ఎత్తయిన ప్రధాన గోపురం, ఆలయం చుట్టూ 650 అడుగుల వెడల్పు 13 అడుగుల లోతు ఉన్న కందకం ఉంది. ఇంత పెద్ద గుడి మన దేశంలో కూడా ఎక్కడా లేదు. కులేన్ కొండలతో, అడవిలో ఉండే ఈ ఆలయం ఇప్పటికీ టూరిస్టులని ఆకర్షిస్తోంది. నిజానికి ఇది విష్ణుమూర్తి కోసం కట్టిన గుడి. పెద్ద విష్ణుమూర్తి విగ్రహం ఇప్పటికీ ఉంది. అయితే ఖ్మేర్ వంశంలో తరవాత వచ్చిన రాజులు బౌద్ధాన్ని పాటించారు. ఆ టైంలో ఆ గుడిని బౌద్ధారామంగా మార్చారు. మార్చటం అంటే గుడిలో దేన్నీ కదపకుండా బుద్ధుడి, బోధిసత్వుని బొమ్మలని తెచ్చి పెట్టారు తప్ప, గుడిని ఏమాత్రం పాడు చేయలేదు. ఇదంతా 14వ శతాబ్దంలో జరిగింది. తర్వాత యూరోపియన్ల వలసలు కూడా పెరిగి కాంబోడియన్ కల్చర్ లో చాలా మార్పులొచ్చాయి.'ఫునమ్ ఫెన్' - కంబోడియా రాజధాని. ఇక్కడి కరెన్సీ కంబోడియన్ రియాల్స్ కానీ కంబోడియాలోని లావాదేవీలన్నీ అమెరికన్ డాలర్లలోనే జరుగుతాయి. లోకల్ కరెన్సీ వాడకం చాలా తక్కువ. అధికారిక భాష 'ఖ్మేర్'. కంబోడియా దేశ అధికార మతం బౌద్ధం. ఆ దేశపు పాపులేషన్‌లో 95% మంది ఇదే మతాన్ని పాటిస్తారు. వియత్నాం, చైనా మూలాలు ఉన్న ప్రజలతో సహా ఇక్కడ 30 రకాల గిరిజన జాతుల ప్రజలు ఉంటారు. ఇప్పటికీ రాచరిక విధానం అమల్లో ఉన్న దేశం ఇది.

**ఎలా వెళ్లాలి :** ఇక్కడికి వెళ్లటానికి మరీ ఎక్కువ ఖర్చు కాదు. 20,000 నుంచి 30 వేల మధ్యలో కొన్ని ట్రావెల్ ఏజెన్సీలు ఆంగ్ కోర్ వాట్ టూర్ ఏర్పాటు చేస్తున్నాయి. అయితే ఆంగ్ కోర్ వాట్ టెంపుల్ మాత్రమే కాకుండా చుట్టు పక్కల ఉన్న దేవాలయాలు కూడా ఆ టూర్ ప్యాకేజ్‌లో భాగంగా ఉన్నాయో లేదో చూసుకోవాలి.

ట్రావెల్ ఏజెన్సీలతో కాకుండా సొంతంగా వెళ్లాలి అనుకుంటే%ాా% ముంబై, ఢిల్లీ నుంచి సియామ్‌రీప్ సిటీకి ఫ్లైట్స్ ఉన్నాయి. సియామ్‌రీప్ ప్రాంతమంతా దేవాలయాలు, బౌద్ధారామాలు వేలల్లో ఉంటాయి. అవన్నీ చూడాల్సినవే. సియామ్‌రీప్ చేరుకున్న తర్వాత అక్కడే లోకల్ టూర్ గైడ్స్, ట్రావెల్స్ లో ప్యాకేజ్ తీసుకోవచ్చు. లేదంటే వెహికల్స్ అద్దెకు తీసుకొని కూడా తిరగొచ్చు.

# మానేరు వాగు మధ్యలో చిక్కుకున్న రైతులు

**6 రోజులుగా ప్రవాహం**
**తగ్గుతుందని ఎదురుచూపు**
**ఆహారం అయిపోవడంతో పస్తులు**
**మీడియాకు సమాచారం**
**అందడంతో కథనాలు**
**రైతులను కాపాడిన డిఆర్ఎఫ్ టీమ్**





సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) పొలాలలో పనులకు వెళ్లి మానేరు వాగు మధ్యలో చిక్కుకున్న రైతన్నలు 6 రోజులుగా ప్రవాహం తగ్గుతుందని ఆశగా ఎదురు చూశారు. తమ వద్ద ఉన్న ఆహార పదార్థాలు అయిపోవడంతో పస్తులు ఉండే పరిస్థితి నెలకొంది. ప్రవాహం తగ్గుతుందేమో ఊర్లోకి వెళ్దాం అనుకున్నా వారి ఆశలు అడియాశలు అయ్యాయి. రోజు కురుస్తున్న వర్షానికి ప్రవాహం పెరుగుతుంది కానీ, తగ్గడం లేదు. 6 రోజులుగా పొలం పనులకు వెళ్లిన రైతులు ఇంటికి రాకపోయేసరికి బిక్కుబిక్కుమంటూ ఏడ్చిన కుటుంబీకులు. సహాయం చేయాలని గ్రామస్తులను వేడుకుంటున్నారు. గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామస్తులు అధికారులకు సమాచారం ఇచ్చిన ఎవరు రాలేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. వరద కారణంగా పొలాల్లో చిక్కుకున్న రైతులను కాపాడాలని కనీసం తినడానికి ఏమన్నా అందించాలని రైతులు అల్లాడి రాజ్యం, మెతుకు ఎల్లయ్య వేడుకున్నారు.

### రైతులను కాపాడాలని భాజపా డిమాండ్

సమాచారం తెలియడంతో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిబోయిన గోపి, భాజాపా శ్రేణులు ఘటన స్థలానికి వెళ్లి రైతులను కాపాడాలని, కనీసం వారికి తినడానికి ఆహార పదార్థాలు పంపించాలని అధికారులను కోరారు.

### సహాయక చర్యలు ప్రారంభించిన పోలీసులు

సమాచారం అందుకున్న గంభీరావుపేట ఎస్సై బి.మహేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రవాహం ఎక్కువ ఉండడం, పస్తులు ఉన్నారని తెలియడంతో ఆహార పదార్థాలను వారి వద్దకు పంపించారు.

### మానేరు వాగు మధ్యలో చిక్కుకున్న రైతులను కాపాడిన డిఆర్ఎఫ్ టీమ్

ఇద్దరు రైతులు అల్లాడి రాజాం, మెతుకు ఎల్లయ్య లు వ్యవసాయ పనుల నిమిత్తం పొలాల వద్దకు వెళ్లగా జిల్లాలో గత నాలుగు రోజులుగా పడుతున్న భారీ వర్షాల వల్ల మానేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగు మధ్యలో నాలుగు రోజులుగా చిక్కుకొని ఉన్నారన్న సమాచారం మేరకు ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గంభీరావుపేట ఎస్.ఐ మహేష్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ డిఆర్ఎఫ్ టీమ్, ఫిషరిస్, ఫైర్ డిపార్ట్మెంట్ సహకారంతో ఇద్దరు రైతులను కాపాడి సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగిందని, ఈ రెస్క్యూ ఆపరేషన్ లో డిఆర్ఎఫ్ టీమ్ సభ్యులు, ఫిషరిస్,ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారని ఎస్.ఐ మహేష్ తెలిపారు.

### మానేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది ప్రజలు అప్రమత్తంగా ఉండండి: ఎస్సై మహేష్

జిల్లాలో గత నాలుగు రోజులుగా పడుతున్న భారీ వర్షాల వల్ల మానేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగులోకి రైతులు ప్రజలు ఎవరు వెళ్ళవద్దు అని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అనవసరంగా ప్రమాదాలకు గురికావద్దని, పిల్లలను ప్రవాహాల వద్దకు పంపవద్దు అని పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని గంభీరావుపేట ఎస్ ఐ మహేష్ తెలిపారు.

# టీయూడబ్ల్యు జె ఐ జె యూ నిజాంబాద్ కమిటీ మొదటి సమావేశం




నిజామాబాద్(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు కమిటీ పోయిన నెల 14వ తేదీ నాడు రాజ్యాంగబద్ధంగా నామినేషన్లు, స్క్రూటీనీ ,విడ్రాలు జరిగాయి అధ్యక్ష, క్యాషియర్ పదవులకు పోటీలో నిలిచారు. మిగతా పదవులుకు, ఈసీ నెంబర్లు ఏకగ్రీవం గా ఎన్నుకోబడ్డరు. అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ లో నిలిచారు ఈ ముగ్గురి మధ్య ఎలక్షన్ జరగా పోటాపోటీగా ఎడ్లసంజీవ్, పుట్టి మురళి ల మధ్య పోటీ జరిగింది ఈ పోటీలో ప్రమోద్ మూడో స్థానంలో ఉండి మురళి, ఎడ్ల సంజీవ్ మధ్య హోరాహోరిగా పోటీ జరిగి చివరికి ఎడ్ల సంజీవ్ గెలిచినట్లు ,క్యాషియర్ పదవికి ఇద్దరు పోటీలో ఉండగా సిరిగద ప్రసాద్ లు గెలుపొందినట్టు రాష్ట్ర కమిటీ, ఇన్చార్జులు ప్రకటించారు.,కమిటీ ఎన్నిక జరుగానే పని కాదు అని అధ్యక్ష కార్యదర్శులు, క్యాషియర్లు మొదట ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగాలి దాని కోసం రాష్ట్ర కమిటీ నీ,ఎమ్మెల్సీ కవితను ఈనెల 13న ప్రమాణ.స్వీకారోత్సవానికి ఆహ్వానించారు వారు వస్తామని మాటిచ్చారని ఈ విషయము కమిటీ అందరికీ తెలియాలని మీటింగ్ ఏర్పాటు చేశారు మీటింగ్ లో ఏ ఏ కార్యక్రమం నిర్వహించాల్సిందనీ అన్ని విషయాలు చర్చించుకున్నారు పలు నిర్ణయాలు తీసుకుని బాధ్యతగా ఒక్కొక్కరికి ఒక బాద్యత లు అప్పగించి ఆ సభను విజయవంతం చేయాలని. అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ కోరారు

# ఉచిత ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నవాజ్ బాషా

**మదనపల్లె** దిలీప్ టెక్స్టైల్స్ డుంగల్ చంద్ జ్ఞాపకార్థం ఉచిత ఆర్ఓ ప్లాంటును వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నమయ్య జిల్లా మదనపల్లే ఎమ్మెల్యే నవాజ్ భాషా కొనియాడారు. నేడు మదనపల్లె పట్టణంలోని ఈస్టుకొత్తపేట నందు డుంగల్ చంద్ కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో మున్సిపాలిటీ స్థలం నందు ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నూర్అజామ్, కౌన్సిలర్లు డిష్ రామక్రిష్ణారెడ్డి, వసిమ్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నర్సింహారెడ్డి, పట్టణ ప్రముఖులు, డుంగల్ చంద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డుంగల్ చంద్ వంటి మంచి వ్యక్తి, సేవా గుణం కలిగిన వ్యక్తి చిన్న వయసులోనే దూరం కావడం బాధాకరమన్నారు. ఆయన చేపట్టిన ఎన్నో సేవా కార్యక్రమాలను వారి కుటుంబ సభ్యులు కొనసాగించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఆయన పేరున ట్రస్టు ఏర్పాటు చేసి మొదటి వర్ధంతి సందర్భంగా ఆర్ఓ ప్లాంటును ఏర్పాటు చేసి మునిసిపాల్టీకి అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# భళా భారత్... ప్రశంసించిన వరల్డ్ బ్యాంక్

**న్యూఢిల్లీ :** భారత్‌లోని డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ప్రపంచ బ్యాంక్ ప్రశంసించింది. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా 47 ఏళ్లలో సాధించాల్సింది కేవలం ఆరేళ్లలనో సాధించారని కితాబునిచ్చింది. దీనిపై ఓ నివేదికను కూడా విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో జరిగిన విలువ దేశ జీడీపీలో 50% మేర ఉన్నట్టు ఈ రిపోర్ట్ స్పష్టం చేసింది. బ్యాంకులు కస్టమర్స్ కోసం పెట్టే ఖర్చు కూడా భారీగా తగ్గిందని వెల్లడించింది. 23 డాలర్ల నుంచి 0.1 డాలర్లకు పడిపోయిందని నివేదించింది. ఇదంతా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వల్లే అని తేల్చి చెప్పింది. 2022 మార్చి నాటికి భారత్ 33 బిలియన్ డాలర్ల మేర సేవింగ్స్ చేసుకోగలిగిందని, ఇది జీడీపీ లో 1.14%తో సమానమని వివరించింది. ఇది డీబీటీ ద్వారానే ఇది సాధ్యమైందని స్పష్టం చేసింది. ఓ డాక్యుమెంట్‌ని తయారు చేసింది ప్రపంచ బ్యాంక్. భారత ఆర్థిక శాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన లెక్కల ప్రకారం ఈ డాక్యుమెంట్‌ని రూపొందించింది. ఉ20 సదస్సులో డిజిటల్ భారత్ నినాదాన్ని గట్టిగా వినిపించాలనుకుంటున్న భారత్‌కి ఈ నివేదిక మరింత జోష్ ఇచ్చింది. ఇదే విషయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. 47ఏళ్లలో సాధించాల్సింది కేవలం ఆరేళ్లలోనే సాధించామంటూ ప్రపంచ బ్యాంక్ నివేదించిందని వెల్లడించారు. "కేవలం ఆరేళ్లలో 80% మేర డిజిటల్ లావాదేవీలు జరిగే స్థాయికి భారత్ చేరుకుంది. ఈ ఘనత సాధించాలంటే కనీసం 5 దశాబ్దాలు పడుతుంది. కానీ...ఇండియా మాత్రం ఆరేళ్లలోనే సాధించింది. ఇదంతా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వల్లే. ఆధార్, జన్‌ధన్ బ్యాంక్‌తో పాటు మొబైల్ ఫోన్స్ కూడా ఈ ఘనత సాధించడంలో ఎంతో తోడ్పడ్డాయి. పీఎంజేడివై ఖాతాల సంఖ్య 2022 నాటికి 46.2 కోట్లకు పెరిగింది. ఇందులో మహిళలకే 56% మేర అకౌంట్‌లున్నాయి. ఐడెంటిటీ వెరిఫికేషన్ కోసం ఆధార్‌ని తప్పనిసరి చేయడమూ కలిసొచ్చింది. యూపిఐకి భారత దేశ ప్రజలు చాలా తొందరగా అలవాటు పడ్డారని ప్రపంచబ్యాంక్ నివేదిక స్పష్టం చేసింది.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అవకతవకలకు అధికారులే బాధ్యులు

**హైదరాబాద్ :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగితే పూర్తిస్థాయి బాధ్యత అధికారులదే అని మంత్రి కేటీఆర్ అన్నారు. తప్పు చేసిన అధికారులను ప్రభుత్వ ఉద్యోగం నుంచి తీసి వేసే స్థాయిలో కఠిన చర్యలు ఉంటాయని మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. ఈ మొత్తం ప్రక్రియలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసారు. ఎక్కడా తప్పు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లదే అన్నారు. ఇండ్ల ఎంపికలో ఏదైనా ఇబ్బందులు జరిగితే వాటిని ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో గృహలక్ష్మి పథకం కూడా త్వరలో ప్రారంభమవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో గృహలక్ష్మి కార్యక్రమానికి కొన్ని మార్పు చేర్పులు చేయాలని మంత్రులు ముఖ్యమంత్రిని కోరామన్నారు. వారు సూచించిన మార్పులకు ముఖ్యమంత్రి సూచనప్రాయంగా అంగీకరించారని తెలిపారు. హైదరాబాద్ నగరంలో నోటరీ ప్రాపర్టీల అంశంలోనూ త్వరలో పూర్తి మార్గదర్శకాలు వస్తాయన్నారు. 58, 59 జీవోల ద్వారా కూడా పెద్ద ఎత్తున ప్రజలకు ఉపశమనం లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వివిధ రకాల కార్యక్రమాల ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం, పట్టాల రెగ్యులరైజేషన్, నోటరీ ఆస్తుల అంశం వంటి కార్యక్రమాల ద్వారా ప్రతి నియోజకవర్గానికి కనీసం 15 నుంచి 20వేల మందికి లబ్ధి కలిగిందన్నారు. మూసి పరివాహక ప్రాంతంలో ఉన్న కబ్జాలను తొలగించి, వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం. ఈ కార్యక్రమాన్ని కూడా వేగంగా ముందుకు తీసుకువెళ్తామని కేటీఆర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం భారతదేశంలో ఎక్కడ లేదని అన్నారు. 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో పక్కా ఇల్లు నిర్మాణం చేసి ఇచ్చే కార్యక్రమం దేశంలోని ఏ రాష్ట్రంలో లేదని తెలిపారు. హైదరాబాద్ నగరం ఒక్కొక్క 50 లక్షల విలువైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదల కోసం ఉచితంగా అందిస్తున్నామన్నారు. హైదరాబాద్లో నిర్మాణం చేస్తున్న లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం విలువ 9100 కోట్లు ఉందని తెలిపారు. ప్రభుత్వానికి అయిన ఖర్చు 9100 కోట్లు, కానీ వాటి మార్కెట్ విలువ దాదాపు 50 వేల కోట్ల రూపాయలు పైనే అన్నారు. హైదరాబాద్ నగరంలోని పేద ప్రజలకు సుమారు 50,000 కోట్ల రూపాయలకు పైగా విలువైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం మాదే అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి అధికారులు కష్టపడి పూర్తి చేస్తున్నారు, వారికి అభినందనలు అని తెలిపారు. మొదటి దశ 11,700 వేల ఇండ్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పేదలకు అందించామన్నారు. ఈనెల 21వ తేదీన రెండవ దశ దాదాపు మరో 13,300 ఇండ్లను మరోసారి అందించనున్నామని తెలిపారు. అత్యంత పారదర్శకంగా అర్హులైన పేదలకు మాత్రమే అందిస్తున్నామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో ఎవరి ప్రమేయం లేదని అన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల ప్రమేయం ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపికను పూర్తిస్థాయి బాధ్యత అధికారులకే అప్పగించిందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరి వివరాలతో కంప్యూటర్ ఆధారిత డ్రా తీస్తున్నామని, లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామన్నారు. ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా మీడియా ముందు నిర్వహిస్తున్నామన్నారు

# 500వందలకే గ్యాస్ సిలిండర్ టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం పట్టణ పరిధి 16,19,20 వ వార్డుల్లో పల్లపు వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన గడపగడప కు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత భూమి లేని నిరుపేదలకు ప్రతి ఏడాది 12000వేల రూపాయలు, ఇందిరమ్మ ఇంటికి 5లక్షలు సహాయం, రైతులకు 2లక్షలు రుణమాఫీ, 500వందలకే గ్యాస్ సిలిండర్, 2లక్షల ఉద్యోగాల ఏర్పాటు, ఫీజ్ రీయంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ ద్వారా 5లక్షలు, 4వేల రూపాయల నిరుద్యోగబృతి, రైతులకు, కౌలు రైతులకు 15వేల రూపాయల పెట్టుబడి సహాయం,18సం"పై బడిన విద్యార్థులకు ఎలెక్ట్రిక్ స్కూటర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇల్లు లేని ప్రతి ఎస్సీ, ఎస్టీ, కుటుంబానికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయల ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాలో డిప్యూటీ మేయర్ గా తెలంగాణ మహిళ

**హైదరాబాద్ :** ఆస్ట్రేలియాలో డిప్యూటీ మేయర్‌గా తెలంగాణ మహిళ ఎన్నికయ్యారు. ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్‌వేల్స్‌లోని సిడ్నీలోని స్ట్రాత్‌ఫీల్డ్ మున్సిపాలిటీకి డిప్యూటీ మేయర్‌గా కర్రి సంధ్యారెడ్డి అనే మహిళ ఎన్నికయ్యారు. ఆస్ట్రేలియాలో డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి భారత సంతతి మహిళగా సంధ్యారెడ్డి గుర్తింపు పొందారు. సంధ్యారెడ్డి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌కు చెందినవారు. సంధ్యా రెడ్డి హైదరాబాద్‌లోని స్టాన్లీ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివాడు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఏం పూర్తి చేశారు? 1991లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన కర్రి బుచ్చిరెడ్డితో సంధ్యా రెడ్డి వివాహం జరిగింది. తల్లిదండ్రులు పాథోళ్ల సారారెడ్డి, శంకర్‌రెడ్డి. పెళ్లి తర్వాత భర్తతో కలిసి ఆస్ట్రేలియా వెళ్లింది. అక్కడే చదువు కొనసాగించాడు. ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ నుండి మైగ్రేషన్ లాలో డిగ్రీ. చదువు పూర్తయ్యాక ఇమ్మిగ్రేషన్ లాయర్‌గా పనిచేశారు. ఆస్ట్రేలియాకు చెందిన ఆమె తన భర్తతో కలిసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసింది.స్ట్రాత్‌ఫీల్డ్‌లోని హోమ్ బుష్ కమ్యూనిటీ సెంటర్‌లో భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో సంధ్యా రెడ్డి గొప్ప చొరవ చూపారు. 2020లో, ఆమె సేవలకు గానూ సిటిజన్ ఆఫ్ ది ఇయర్ అవార్డుతో గుర్తింపు పొందింది. సంధ్యా రెడ్డి స్ట్రాత్‌ఫీల్డ్‌లో ఉంటారు. స్ట్రాత్‌ఫీల్డ్‌లో 2021లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి.అప్పట్లో సంధ్యారెడ్డి చురుకుదనం, సేవా కార్యక్రమాలను స్థానిక తెలుగు వారు.. ప్రవాస భారతీయులు? ఆస్ట్రేలియన్లు కూడా ఆమెను పోటీ చేయమని కోరారు. దీంతో ఆమె స్థానిక లేబర్ పార్టీ, లిబరల్ పార్టీ అభ్యర్థులపై స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి.. ఎన్నికల్లో విజయం సాధించారు. స్ట్రాత్‌ఫీల్డ్ మునిసిపాలిటీకి ప్రతి ఏడు మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నిక ఉంటుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో డిప్యూటీ మేయర్‌గా సంధ్యారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ అవకాశం రావడం పట్ల సంధ్యారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. సంధ్యా రెడ్డికి నీల్ రెడ్డి, నిఖిల్ రెడ్డి అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో నిఖిల్ ఆస్ట్రేలియా జాతీయ చెస్ ఛాంపియన్‌గా ఈ ఏడుగురిని గెలుచుకున్నాడు. ఆస్ట్రేలియాలో తెలంగాణ మహిళా శక్తిని చాటిచెప్పిన సంధ్యారెడ్డికి బీఆర్ఎస్ ప్రవాస విభాగం కోఆర్డినేటర్ బిగాల మహేశ్, ఇతర నాయకులు హర్షం వ్యక్తం చేశారు. స్ట్రాత్‌ఫీల్డ్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైనందుకు ఆమెను అభినందించారు. తెలుగు రాష్ట్రాలకే గర్వకారణమని ఆమె అన్నారు.

# రాగి దొంగలు అరెస్టు

**తిరుపతి** చిల్లకూరు మండలంలో ప్రైవేటు కంపెనీ మరియు రొయ్యల గుంటల వద్ద కాపర్ వైర్ చోరీ చేస్తున్న నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి నాలుగు లక్షల 15వేల రూపాయల విలువచేసే వైరును స్వాధీనం చేసుకున్నామని తిరుపతి జిల్లా గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు. తిరుపతి జిల్లా చిల్లకూరు గ్రామంలోని పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. కాపర్ వైర్ చోరీ కేసులో ముద్దాయిలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ చిల్లకూరు మండలం కడివేడు గ్రామంలోని ప్రవేటు కంపెనీలో గత నెలలో భారీగా కాపర్ చోరీకి గురైందని కంపెనీ వారి ఫిర్యాదుతో ముద్దాయిల కొరకు నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈరోజు పోటు పాలెం వద్ద కృష్ణ, శివమణి, చెంచయ్య, పుల్లయ్య అనే నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి నాలుగు లక్షల 15 వేల రూపాయల విలువచేసే వైర్ ను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ముద్దాయిలపై గతంలో ఇంకా ఏమైనా కేసులు ఉన్నాయా లేదో విచారిస్తున్నామని ముద్దాయిలను పట్టుకోవడంలో కష్టపడి పని చేసిన సిబ్బంది కీ రివార్డులు అందిస్తున్నామని అన్నారు.

# గురువులంటే మట్టి లో మనిక్యాలను తీసే శోదకులు



దర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల కేంద్రములోని హంసవాహిని పాఠశాలలో శుక్రవారము పాఠశాల యాజమాన్యం ఘనంగా గురు పూజోత్సవం కార్య క్రమం నిర్వహించారు కారస్పెండెంట్ యం.మాన్సింగ్ ఈ సందర్భంగా మాట్లాడుతు పాఠశాలలోని ఆయా తరగతులకు చెందిన విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు బోధించినట్లు తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు,10వ తరగతికి చెందిన మొహమ్మద్ రెహానూ హుస్సేన్ సంఘీక శాస్త్రన్ని బోధించినట్లు చెప్పారు హుసేన్ మాట్లాడుతు సార్ లు మాకూ చదువు గురించి హొంవర్క్ అని నోట్స్ అని బాధిస్తున్నరని అనుకునేవాళ్లం మమ్ములను గొప్పవాలను తయారు చేస్తున్నారు మాగురువులు దేవుళ్ల తో సమానం అని అన్నారు. ఇతర క్లాస్ ల పిల్లలు ఉపాధ్యాయుల వలె చాలాబాగుగా క్లాసులలో బోధన చేసారు. ఈ కార్యక్రమములలో హెచ్ఎం చక్రపాణి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, రామకృష్ణ, నవీన్, ఇతర ఉపాధ్యాయిని ఊధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీలో బీపీ మండల్ జీవిత చరిత్ర పుస్తకం విడుదల



నిజామాబాద్(ప్రశ్ న్యూస్)తెలంగాణ విశ్వవిద్యాలయంలో బీపీ మండల్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ యాదగిరి,కళాశాల ప్రిన్సిపాల్ హారతి బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ అసిస్టెంట్ రిజిస్టర్ సాయి గౌడ్ బీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా విడుదల చేయడం జరిగింది,దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ భాషలో ఏ రాష్ట్రాలలో కూడా బీపీ మండల్ జీవిత చరిత్ర పైన పుస్తకం విడుదల కాలేదు. రాయబడలేదు, కానీ మొట్టమొదటిగా డాక్టర్ సంగి శెట్టి శ్రీనివాస్ తెలుగు అధ్యాపకుడు కృషితో దేశంలో మొట్టమొదటి బీపీ మండల్ జీవిత చరిత్ర తెలుగులో రాయడం జరిగింది తెలంగాణ యూనివర్సిటీలో విడుదల చేయడం జరిగింది

# క్షయ వ్యాధిగ్రస్తులకు త్రినేత్ర పౌండేషన్ చేయుత



శంషాబాద్ (ప్రశ్న న్యూస్) క్షయ వ్యాధిగ్రస్తులకు చేయుతనందించే క్రమంలో త్రినేత్ర పౌండేషన్ ఆద్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులను అందచేసినట్లు త్రినేత్ర పౌండేషన్ ప్రతినిధి పరమేశ్వరీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు క్షయ వ్యాధిగ్రస్తులకు మందులు ఎంత అవసరమో పౌష్టికాహరం కూడా అంతే అవసరమని అన్నారు. ముఖ్యఅథితిగా పాల్గోన్న శంషాబాద్ ఏసీపి రాంచందర్ రావు మాట్లాడుతు క్షయ వ్యాధిగ్రస్తులకు చేయుత అందించేందుకు మానవతాదృక్పదంతో దాతలు ముందుకు వచ్చి చేయుతనందించాలని పిలుపు నిచ్చారు. అనంతరం సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్ వైజర్ మహ్మద్.

రహీం మాట్లాడుతు జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్.అరుణ కుమారి ఆద్వర్యంలో క్షయ నిర్మూలన కార్యక్రమం ముందుకు దూసుకు పోతుందని, నిర్ధేశిత సమయంలో లక్ష్యాన్ని అధిగమించేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు అందించిన త్రినేత్ర పౌండేషన్ సభ్యులకు దన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.శ్రీనివాస్, ఎస్టిఎస్.నరేశ్, ల్యాబ్ టెక్నిషియన్. ప్రసన్న తదితరులు పాల్గోన్నారు.

## కేసీఆర్ మాటలకు చేతలకు పొంతన వుండదు

**నల్గొండ** నల్గొండ జిల్లా దేవరకొండ సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బీజేపీ బూత్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పాల్గోన్నారు. ఈటెల మాట్లాడుతూ పదిలక్షల దళిత గిరిజన బంధు ఇస్తానని కేసీఆర్ చెప్పి మోసం చేసారని వేదిక మీదకి వచ్చిన ఇద్దరు మహిళలు చెప్పారు. కేసీఆర్ మాటలకు చేతలకు పొంతన ఉండదు. దళితులు, గిరిజనులు, ప్రజలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కేసీఆర్ కి గుర్తుకు వస్తారు.. అసెంబ్లీ లో సమస్యలపై ప్రశ్నిస్తే స్పీకర్ మైకు బంద్ చేస్తాడు,కేసీఆర్ తన మాటలతో దాటేస్తారు. మారుమూల,చీకటి ప్రాంతంలో ఉన్న ప్రజలు సొంతిటి కల తో నమ్మి ఓట్లేశారు,కానీ హైద్రాబాద్ లో కూడా సరిగ్గా డబల్ బెడ్రూమ్ ఇవ్వలేదు. పక్క రాష్ట్రంలో కట్టినన్ని ఇళ్ళు కూడా మన రాష్ట్రంలో కట్టకుండా మోసం చేసాడు. దేవరకొండ ప్రాంతానికి చెందిన చందంపేట మండలంలోని చిన్నారిని హైదరాబాద్ లో ఉన్న నందనవనం కాలనీ లో ఆరుగురు చేరిచిన ఘటన చూస్తుంటే, మరొకరు లక్ష్మి అనే మహిళ అన్న ఇంటికి పోయి వస్తుంటే ఎల్బీ నగర్ లో పోలీసులు అపి తమ వాహనం లో తిప్పి తిప్పి కొట్టి చిత్ర హింసలు పాలు చేసిన సంగతి చూస్తుంటే మహిళ కు రక్షణ ఎక్కడుందనిపిస్తోంది. పొట్ట చేత పట్టుకొని హైద్రాబాద్ కు కూలి కోసం వెళ్లిన వారికి తమ ప్రభుత్వం ఏమైనా సాయం చేసిందా. వృద్ధులకు, వితంతువులు పింఛన్లు ఇవ్వకుండా తన దగ్గరే తాళం వేసుకొని హైద్రాబాద్ లో కూర్చున్నాడు,దమ్ముంటే కేసీఆర్ పింఛన్లు అందచేసి ఎన్నికలకు రావాలి. నిరుద్యోగ భృతి విషయంలో ఓట్ల కోసం వచ్చే వారిని ప్రశ్నించాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ఏ ముఖం పెట్టుకొని ఎన్నికలకు వస్తారు. గిరిజన ప్రాంతాల్లో గుడుంబా అరికట్టాలని కేసీఆర్ పిలుపు ఇస్తే సంతోషంతో అందరూ సహకరిస్తే ఆ స్థానాల్లో కేసీఆర్ మద్యం పెట్టి 45 వేల కోట్ల సొమ్ము చేసుకుంటున్నారు. ఎల్ఎలబీసీ ఇ సొరంగ మార్గం పది సంవత్సరాలు గా ఇప్పటికి ఎందుకు పూర్తి చేయలేదు. .కోమటిరెడ్డి అసెంబ్లీలో ప్రశ్నించారు. సొరంగం పూర్తయితే 2 లక్షల ఎకరాలకు నిరందేది. నన్ను పార్టీ నుంచి వెల్లగొడితే నేను బయటకు వచ్చి దమ్ముంటే కేసీఆర్ ని నా మీద పోటీ చేయమని సవాల్ విసిరి...ఎన్నో రకాలుగా నన్ను ఓడగొట్టాలని చేసిన ప్రజలు నన్ను గెలిపించి ఆత్మ గౌరవ బావుటా ఎగురవేశారు. అక్రమంగా సంపాదించిన డబ్బుసంచులతో ఎన్నికలు మీ ముందుకు వస్తారు ఇచ్చిన డబ్బులు తీసుకొని ఓటు మాత్రం ధర్మానికి వేయండి.కేసీఆర్ ని ఓడగొట్టాలని అయన పిలుపునిచ్చారు.

## అదుపు తప్పిన కారు..విద్యార్థులకు గాయాలు

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి శంషాబాద్ ప్రధాన రహదారి సర్వీస్ రోడ్ లో కారు బీభత్సం సృష్టించింది. ఆగి ఉన్న డిసిఎం వ్యాన్ ను కారు ఢీ కొట్టింది. కారు లో ప్రయాణిస్తున్న ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కాలేజ్ కు బంక్ కొట్టి యాప్ ద్వారా కారు అద్దెకు తీసుకొని విద్యార్థులు షికార్లు కొడుతున్నారు. ఎవరిదో లైసెన్స్ యాప్ లో అప్ లోడ్ చేసి కారు అద్దెకు విద్యార్థుల తీసుకుంటున్నారు. నిర్వాహకులు డ్రైవింగ్ రాకపోయిన కారు అద్దెకు ఇస్తున్నట్లు గుర్తించారు. డ్రైవింగ్ సరిగ్గా రాకపోవడంతో విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కండిషన్ లేని బండ్లను అద్దెకిస్తున్నారు. యువత ప్రాణాలతో చెలగడం ఆడుతున్నారు.

## గంజాయి స్మగ్లర్ అరెస్టు

**రాచకొండ** బీహార్ మహాదేవ్ పుర నుండి హైదరాబాద్ కు గంజాయి తీసుకువచ్చి అమ్ముతున్న బీహార్ కు చెందిన లాల్ దాసు అనే వ్యక్తిని చౌటుప్పల్ పోలీసులు అరెస్ట్ చేసారు. నిందితుడి నుండి 3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నైట్ టైం లో వెహికల్ చెకింగ్ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితున్ని అదుపులోకి తీసుకొని గంజాయి స్వాధీనం చేసుకున్నాం. అదే విధంగా యాదగిరి గుట్ట పీఎస్ పరిధిలో 2.5కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నానీ. గంజాయి పై ఉక్కుపాదం కొనసాగుతుందని పోలీసులు వెల్లడించారు....

## నాగుపల్లిలో ఉద్రిక్తత

**భద్రాద్రి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లిలో అటవీశాఖ అధికారులకు గిరిజనులకు మధ్య వాగ్వాదం జరిగింది. అటవీశాఖ భూముల్లో గిరిజనలు మొక్కలు నటుతున్నారంటూ. గిరిజనులను అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. ఈ భూములు మావే అంటూ అటవీశాఖ అధికారులతో గిరిజనులు వాగ్వాదానికి దిగారు.

## కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ



**తుగ్గలి** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామపంచాయతీ నందు నూతనంగా మంజూరైన పింఛన్లను విద్యా కమిటీ చైర్మన్ రఘు శుక్రవారం రోజున గ్రామ సచివాలయం నందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో నిర్వహించిన జగనన్న సురక్ష అనే కార్యక్రమం ద్వారా అర్హత కలిగి ఉండి పథకాలు అందలేనటువంటి లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఆయన తెలియజేశారు. సురక్ష కార్యక్రమం ద్వారా ఎంపికైన 13 మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా సీఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి కూడా ప్రజల కష్టాలను గుర్తించి పై అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు. నూతనంగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులు సీఎం జగన్మోహన్ రెడ్డి కు రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పద్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ కమల్ తేజ,గ్రామ సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీకి ఘనంగా వీడ్కోలు

**కడప** అనంతపురం కు బదిలీ అయిన ఎస్పీ అన్బురాజన్ కు కడప జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుంచి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అభిమాన వీడ్కోలు ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్, సి.ఎస్.ఐ చర్చి సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్ మీదుగా ఎస్పీ బంగ్లా వరకు వీడ్కోలు ర్యాలీ కొనసాగింది. జిల్లా పోలీసులు చూపించిన ప్రేమ, అభిమానం ఎల్లవేళల మరువలేనని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గోన్నారు.

## ఏసీబీ వలలో మండవల్లి ఆర్ఐ కందుల పద్మ రోజా

మండవల్లి ఆర్ఐ కందుల పద్మ రోజా మండవల్లిలోని తన నివాసంలో రూ 38 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. మండలంలోని అయ్యవారి రుద్రవరంలో తన తాతల నుంచి సంక్రమించిన 1.25 ఎకరాలు భూమిని తన పేరున మార్చేందుకు బోయిన సాయికిరణ్ రెవెన్యూ అధికారులను ఆశ్రయించగా ఆర్ఐ పద్మ లంచం డిమాండ్ చేసింది.

ఆమె డిమాండ్ మేరకు సాయికిరణ్ 38వేల లంచం డబ్బులు ఇస్తుండగా ఏసీబీ డిఎస్పి శరత్ బాబు నేతృత్వంలో చేసిన దాడిలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రెవెన్యూ అధికారిపైనే దాడులు జరగడంతో రెవెన్యూ వర్గాల్లో కలకలం చోటుచేసుకుంది.

## యువ గళం విజయాన్ని ఓర్వలేకే దాడులు

**- టిడిపినియోజవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి**



**తాడేపల్లిగూడెం** తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం విజయవంతంగా దూసుకుపోతున్న క్రమంలో వైసిపి వారు ఓర్వలేక దాడులు చేస్తున్నారని, ఆపై వాలంటీర్ల పై కేసులు పెట్టిస్తున్నారని తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి అన్నారు. తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం కార్యాలయం వద్ద ఆయన భీమవరంలో జరిగిన అల్లర్లపై శుక్రవారం స్పందించారు. భీమవరంలో జరిగిన భారీ బహిరంగ సభ విజయవంతమైన తరువాత వైసిపి గుండాలు రాళ్లతో దాడికి పాల్పడ్డారని వారిని యువగలం కార్యకర్తలు అడ్డుకుంటే వారిపై కేసులు పెట్టారన్నారు. పోలీసులు ఈ విషయంలో ఏకపక్షంగా వ్యవహరించి 38 మంది టిడిపి కార్యకర్తలపై కేసులు పెట్టడంతో పాటు, వయోవృద్ధురాలు, ఎంతో సౌమ్యం గా ఉండే జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి పై కూడా 307 కేసు పెట్టడం దారుణం అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ చేసిన పాదయాత్రకు తమ ప్రభుత్వం ఎంతో సహకరించిందని గుర్తు చేశారు. వైసిపి నాయకులు ,కార్యకర్తలు ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత, టిడిపి పై పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక దాడులకు పాల్పడుతున్నారన్నారు. డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ యువగలం పాదయాత్ర పై నోటికి వచ్చినట్టు మాట్లాడటం దారుణమన్నారు. యువగలంపై మాట్లాడే కనీస అర్హత ఆయనకు లేదన్నారు. ముందు నీ అవినీతి బాగోతం బయటపడకుండా చూసుకోవాలన్నారు. మంత్రి ఇంట్లో పని చేసే వారిపై కూడా ఎన్నో ఆస్తులు కూడబెట్టి అవినీతి చక్రవర్తిగా మారారన్నారు. చివరికి ప్రభుత్వాన్ని మోసం చేసి టీడీఎస్ బండ్ల రూపంలో కోట్లు దోచుకున్నారన్నారనీ దానిపై కోర్టుకు వెళ్లామన్నారు. ప్రతిపక్షం నీ అవినీతిపై విమర్శలు చేస్తుంటే దానికి సమాధానం చెప్పే ధైర్యం లేక వేరే విషయాలపై ఎదురుదాడికి దిగుతున్నరన్నరు.

## సంక్షేమ పథకాల ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక లబ్ది



**తాడేపల్లిగూడెం** గత నాలుగున్నర ఏళ్లుగా వైకాపా ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు లక్షల రూపాయలు ఆర్థిక లబ్ధి చేకూరుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ స్పష్టం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మంత్రి కొట్టు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన భవన నిర్మాణ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం అన్నిటికీ అతీతంగా అర్హత ప్రామాణికంగా పేదరికం నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా భవన నిర్మాణ కార్మిక కుటుంబాలు కూడా ఆర్థిక లబ్ధి పొందుతున్నాయి అన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, వైయస్సార్ ఆసరా,చేయూత, చేదోడు.... ఇలా అనేక రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రతి భవన నిర్మాణ కార్మికుడి కుటుంబం గత నాలుగున్నర ఏళ్లలో లక్షల రూపాయలు ఆర్థిక లబ్ధి పొందిందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా, మన రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాల ద్వారా భవన నిర్మాణ కార్మికులు లబ్ధి పొందుతున్నారని చెప్పారు. సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 32 లక్షల మందికి 70 వేల ఎకరాలు సేకరించి జగనన్న ఇంటి స్థలం ఇచ్చి ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇస్తుందన్నారు. గతంలో ఏనాడైనా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి అందిందా అని ప్రశ్నించారు. దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఇటువంటి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయా అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తన వంతు కృషి చేస్తానని డిప్యూటీ సీఎం కొట్టు హామీ ఇచ్చారు. అలాగే వెల్ఫేర్ బోర్డు, ఫండ్ కు సంబంధించి కూడా అత్యున్నత న్యాయస్థానం తీర్పును ప్రభుత్వం శిరసావహిస్తుందన్నారు. పెండింగ్ క్లైమ్ లు పరిష్కారానికి తక్షణమే కార్మిక శాఖ మంత్రితో మాట్లాడతానని డిప్యూటీ సీఎం కొట్టు హామీ ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో పిల్లలకు వివాహాలు జరిగితే 30 వేల రూపాయలు పారితోషికం ఇవ్వడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికులను వైకాపా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని చెప్పారు. అదే సమయంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలు పొందుతున్న ఆర్థిక లబ్ధిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారపల్లి రమణారావు మాట్లాడుతూ 1996లో కేంద్రం సంక్షేమ బోర్డు చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. 2009లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ చట్టాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టారన్నారు. ఒక శాతం సెస్ వసూలు చేసి వెల్ఫేర్ బోర్డు కు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ మొత్తాన్ని భవన నిర్మాణ కార్మిక కుటుంబాల సంక్షేమ పథకాల నిమిత్తం మాత్రమే వాడాలని చట్టంలో ఉందన్నారు. తక్షణమే వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని, దాని ద్వారా మాత్రమే సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ క్లెయిమ్లు తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చిర్ల పుల్లారెడ్డి, సిరపరపు రంగారావు, దూలం ప్రసాద్, మండా సూరిబాబు, బాతు నాగేశ్వరరావు, తూము శ్రీనివాస్, ఇంకా పలువురు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## తిరుపతి కలెక్టరేట్ వద్ద ఎం.అర్.పి.ఎస్ నిరసన



**తిరుపతి** ఎస్సీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై బిజెపి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టిన తిరుపతి జిల్లా ఇంచార్జ్ మంద పెంచలయ్య మాదిగ. తిరుపతి కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి వినతిపత్రం సమర్పించారు. తిరుపతి కలెక్టరేట్ వద్ద శుక్రవారం ఎం.అర్.పి.ఎస్ నాయకులు ఎం.అర్.పి.ఎస్ అధ్యక్షులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమం 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా మంద పెంచలయ్య మాదిగ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సూచనలు మేరకు ప్రతి జిల్లా కలెక్టరేట్లో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ నెలలో జరగబోవు ప్రత్యేక పార్లమెంటరీ సమావేశాలలో మోడీ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేస్తామని మాట తప్పారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఇచార్జీలు వెంబడి రాధాకృష్ణ మాదిగ,పులిగుంట్ల గోపి మాదిగ, ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ, ఎంఎస్పి తిరుపతి జిల్లా అధ్యక్షులు తురక అమర్నాథ్ వడ్డెర నగరి నియోజకవర్గ నాయకులువావిల్లా శివయ్య మాదిగ,ఎం.అర్.పి.ఎస్ సానుభూతిపరులు టి.వెంకట వరప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

## దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

**- ఏఐసీసీ సెక్రెటరి సిడి మయ్యప్పన్**




**కర్నూలు** దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ గారని భారత్ జూడో యాత్ర చారిత్రాత్మక మైనదని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ సిడి మయప్పన్ అభివర్ణించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి జరిగిన భారత్ జోడో సమ్మేళన్ యాత్రలో భాగంగా మయ్యప్పన్ గారు మాట్లాడుతూ భారత్ జొడో యాత్ర ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ 7 సెప్టెంబర్ 2022 ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈరోజును ఆ స్ఫూర్తితో ఈ కార్యక్రమము దేశవ్యాప్తంగా ఈరోజు జరిగిందని భారత్ జోడోయాత్ర చారిత్రాత్మకమైన యాత్ర అని ఇది తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారి నుండి రాహుల్ గాంధీ గారు యాత్ర ప్రారంభించి 145 రోజులు 4018 కిలోమీటర్లు నడిచారని శ్రీనగర్ వరకు సాగిన యాత్ర 75 జిల్లాలు 75 పార్లమెంటు నియోజక వర్గాలు 12 రాష్ట్రాలు 2 కేంద్రపాలిత ప్రాంతాల గుండా భారత్ జొడో యాత్ర విజయవంతంగా సాగినదని ఈ యాత్రలో దేశ ప్రజలు రైతులు రైతు కూలీలు కార్మికులు లక్షలాదిగా రాహుల్ గాంధీ కి బ్రహ్మరథం పట్టారని ఈ భారత్ జోడో యాత్ర రాజకీయ యాత్ర కాదని దేశ సమగ్రత సమైక్యతకు నిదర్శనమని వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలు రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాలని కోరుతున్నారని మాయప్పన్ గారు తెలియజేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు పాదయాత్ర మొదలుపెట్టిన తర్వాత మోడీ గారి గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయని మోడీ రకరకాల విన్యాసాలు చేసి రాహుల్ గాంధీ గారి పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయించారని రాహుల్ గాంధీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాడని మోడీ మత కల్లోలాలు సృష్టిస్తున్నాడని మోడీని వ్యతిరేకించే వారందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరుచున్నానని మోడీ ప్రధాని అయ్యాక దేశంలో ఒక చిన్న ప్రాజెక్టు కూడా నిర్మించ లేదని ఏ ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ 500కే ఇస్తుంటే మోడీ గారు 1200 ఇస్తూ ఎన్నికల స్టంట్ గా 200 తగ్గించారని మోసపూరిత మోడీ గారిని నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన చట్టంలోని అన్ని అంశాలను పరిష్కారిస్తారని దేశ ప్రజలు రాహుల్ గాంధీ గారికి మద్దతు ఇవ్వవలసిందిగా మిమ్మల్ని అందరిని కోరుచున్నానని సుధాకర్ బాబు గారు తెలియజేశారు. ముందుగా మయప్పన్ గారు డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు గారి నాయకత్వంలో పార్టీ కార్యాలయం నుండి భారత్ జోడో సమ్మేళన్ యాత్ర బయలుదేరి స్థానిక నెహ్రూ రోడ్డు చౌకు బజార్ గడియారం హాస్పిటల్ పెద్ద మార్కెట్ మీదుగా పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వరకు పాదయాత్ర సాగినది. అనంతరం మయ్యప్పన్ గారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు.

## రోడ్డు ప్రమాదంలో వైఎస్ఆర్సిపి నాయకుడు రామకృష్ణారెడ్డి మృతి

బద్వేలు బద్వేల్ పట్టణం సిద్దవటం రోడ్డులోని భాకరాపేట వైన్ షాప్ ఎదురుగా స్కూటర్లో వెళున్న కృష్ణారెడ్డి అనే వ్యక్తి రాళ్ల లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ కిందపడి అక్కడక్కడ మృతి చెందాడు, ఇతని స్వగ్రామం అట్లూరు మండలం కామసముద్రం వాసిగా గుర్తించారు, రామ్ కృష్ణారెడ్డి అట్లూరు మండలం వైకాపా నాయకుడు ఈ ప్రమాదంపై బద్వేలు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ

**సింహాచలం** దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ శుక్రవారం నాడు సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. అయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.

గర్భగుడిలో ప్రత్యేకపూజలు జరిపారు. కమిషనర్ మాట్లాడుతూ త్వరలో సింహాద్రి అప్పన్న దేవాలయంలో ప్రసాద్ స్కీం పనులు ప్రారంభం అవుతాయి. టూరిజం శాఖ ద్వారా 55 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. అప్పన్న దేవాలయ ఆగమ శాస్త్రానికి అనుగుణంగా కట్టడాలను నిర్మిస్తాం. భక్తుల అవసరాలకు అనుగుణంగా అన్నిసౌకర్యాలను కల్పిస్తాం. టూరిజం శాఖ,దేవాదాయ శాఖ సంయుక్తంగా పనులను ప్రారంభిస్తామనిఅ అన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను,దేవాదాయశాఖ, టూరిజం అధికారులతో పరిశీలించారు..

## దోపిడీల నిలయంగా విశాఖ

**విశాఖపట్నం** అత్యంత సుందరమైన నగరమని అటువంటి సుందరమైన నగరాన్ని ఈరోజు దోపిడీలకు నిలయంగా వైసిపి నాయకులు మార్చేశారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మండిపడ్డారు విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయ్ సాయి రెడ్డి, వైవి సుబ్బారెడ్డి రెండు వర్గాలుగా విడిపోయి విశాఖను దోచుకు తింటున్నారని ఆయన అన్నారు.. విశాఖలో తనకు ఒక్క సెంటు భూమి కూడా లేదని ప్రగల్బాలు పలికిన విజయసాయిరెడ్డి.. తన అల్లుడు కూతురు పేరు మీద కోటానకోట్ల భూములు దోచుకున్నారని ఆయన ఆరోపించారు.. మూడు వేల కోట్ల రూపాయలు విలువచేసే దస్పల్లా భూములను కూడా మింగేసారని .. విజయ్ సాయి రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా ప్రభుత్వంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడుతున్నారని ఆయన అన్నారు

## హత్య కేసులో ఐదుగురు నిందితులు అరెస్ట్

**అమలాపురం** ఈనెల ఒకటవ తారీఖు తేది మధ్యాహ్నం అమలాపురం మండలం, ఈదరపల్లి స్మశానం కాలవ గట్టు వద్ద అదే గ్రామానికి చెందిన పోలిశెట్టి రామకృష్ణ కిషోర్ ఏ కిషోర్ హత్యకు గురయ్యాడు. అతనితో పాటు ఉన్న అడపా సాయి అనే వ్యక్తిని తీవ్రంగా గాయపరిచి దుండగులు పారిపోయిన సంగతి తెలిసిందే. అమలాపురం పట్టణ పోలయిసులు కేసును దర్యాప్తు చేసారు.

కేసులో నిందితులు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. బళ్ళ సతీష్, తాటికాయల శేష సుధీర్, కొప్పుల మణికంఠ ఏ సుబ్రహ్మణ్య మణికంఠ నాయుడు, కోడూరి లోవ శివకళ్యాణ్ ఏ కళ్యాణ్, అడబాల వీరబాబు లను అరెస్టుచేసారు. నిందితులనుంచి ఒక ఐ10 కారు, బుల్లెట్ బండి, ఒకబైకు, హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్, రెండు సర్వే కర్రలు స్వాదీనం చేసుకున్నారు. కేసులో మరికొంతి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

మృతుడు పోలిశెట్టి రామకృష్ణ కిషోర్ ఏ కిషోర్ పై అమలాపురం పట్టణ పోలీసు స్టేషన్ లో రౌడీ షీటు ఉంది. ఆగస్టు 31 వ తేదీ బళ్ళ సతీష్, అతని స్నేహితులపై చేయి చేసుకుని వారిపై దౌర్జన్యం చేసాడు. దాంతో పగ పెంచుకున్న సతీష్ తన వారితో సంప్రదించి మిగిలిన వారి సహకారంతో ప్లాన్ చేసుకుని మధ్యహ్న సమయంలో మద్యం త్రాగి ఈదరపల్లి స్మశానం కాలవ గట్టు వద్ద ఉన్న మృతుడిని కొట్టి చంపడం జరిగినట్లుగా తేలింది. అలాగే ఈ హత్యకు ప్రేరేపించినవారు, సహకరించినవారు మరియు ముద్దాయిల పరారికి తోడ్పడిన వారినందరిని గుర్తించామని పోలీసులు వెల్లడించారు.

## అనుకున్నది ఒక్కటి.అవుతున్నది మరొకటి.?.

అధిష్ఠానం అంతర్మథనంలో పడినట్లు తెలుస్తోంది. దీనికి పరిష్కారం ఎన్నికల సమయానికి అభ్యర్థులను మార్చడమేనని పార్టీ పెద్దలు భావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే ప్రస్తుతం ప్రకటించిన ముందస్తు జాబితాలో స్థానం దక్కని అభ్యర్థులతోపాటు, పలు నియోజకవర్గాల్లో అభ్యర్థిత్వం కోరుతున్న వారంతా రోజూ ప్రగతిభవన్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. సీఎం కేసీఆర్‌తోపాటు పార్టీలోని ముఖ్యులను కలిసి తమ వివరాలు చెప్పుకోవాలని హైదరాబాద్‌కు వస్తున్నారు. కానీ, ప్రగతి భవన్‌లోకి అందరికీ ప్రవేశం లేకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. మరికొంతమంది ఎమ్మెల్యేలు మాత్రం ఏదో ఒక సమయంలో ముఖ్యమంత్రిని కలిసి వెళ్తున్నారు.

### ఖర్చు అదిరిపోతోంది

అభ్యర్థిత్వం దక్కిన అభ్యర్థులకు కూడా సంతోషం లేకుండా పోయింది. ఇందుకు అసంతృప్తులు ఒక కారణమైతే, అనుచర వర్గాన్ని కాపాడుకునేందుకు చేయాల్సివస్తున్న ఖర్చు మరో కారణం. నియోజకవర్గాల్లో అసమ్మతులను అభ్యర్థిత్వం దక్కిన వారే సముదాయించుకోవాలని అధిష్ఠానం సూచించడంతో అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారు. వారిని బుజ్జగించడం ఎలాగో తెలియక అయోమయానికి గురవుతున్నారు. దీనికితోడు ఎన్నికలు జరిగే మరో మూడు నెలలపాటు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులను తమ కనుసన్నల్లో ఉంచుకునేందుకు అయ్యే ఖర్చు కూడా అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తోంది. దీంతో ముందస్తుగా తమను ఎంపిక చేయడం ఎన్నికల్లో ఏ మేరకు మేలు చేస్తుందో ఏమో గానీ, ఇపుడు మాత్రం తమకు ఎన్నడూ లేనన్ని సమస్యలు వస్తున్నాయని అభ్యర్థులు వాపోతున్నారు.వేగంగా మారుతున్న సమీకరణలు

ఇటు రాష్ట్రంలోనూ, అటు జాతీయ స్థాయిలోనూ రాజకీయంగా క్రియాశీల పాత్ర పోషించాలని ఉవ్విళ్లూరుతున్న గులాబీ బాస్ కేసీఆర్‌కు వ్యతిరేక పవనాలు ఎదురవుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

### దూకుడు గా కాంగ్రెస్

తెలంగాణలో కొద్ది రోజుల నుంచి కాంగ్రెస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకుంటోంది. ఇప్పటికే పార్టీలోని సీనియర్లంతా సమైక్యతా రాగం అందుకోవడంతో నియోజకవర్గాల రాజకీయ పరిస్థితుల్లోనూ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. బీఆర్ఎస్‌లోని అసంతృప్తులను పార్టీలో చేర్చుకోవడంలోనూ కాంగ్రెస్ ఆచితూచి అడుగులు వేస్తోంది. అభ్యర్థుల విషయంలోనూ జాగ్రత్తగా నిర్ణయం తీసుకుంటోంది. బీజేపీ కూడా అంతర్గతంగా పార్టీని బలోపేతం చేయడంతోపాటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో జాగ్రత్త వహిస్తోంది. మరోవైపు కేంద్రంలోనూ 'ఇండియా' కూటమి రోజురోజుకూ బలం పుంజుకుంటుండడతోపాటు ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో గెలుపు పవనాలు తమవైపు వీస్తున్నాయనే సంకేతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళుతోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను, ఆ పార్టీ పాల్పడుతున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను జనంలోకి తీసుకెళ్లడంలో కూటమి విజయవంతమవుతోంది. ఇవన్నీ అధికార బీఆర్ఎస్ అంచనాలకు అందడంలేదు. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలోనే ఆ పార్టీ అధిష్ఠానం సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిందన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.తెలంగాణ విమోచన దినోత్సవమైన సెప్టెంబరు 17పై బీఆర్ఎస్ మిన్నకుండిపోయింది. ఆ రోజు సభలు, సమావేశాలు వంటివి నిర్వహించనున్నట్లు కూడా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కానీ, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ పార్టీలు సెప్టెంబరు 17 రోజు సమావేశాలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి. 17న బీజేపీ ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్‌లో 'అమృత్ మహోత్సవ్' ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించారు. కాగా, 16, 17తేదీల్లో హైదరాబాద్ వేదికగా నిర్వహించబోయే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల అనంతరం 17న పది లక్షల మందితో భారీ సభ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. మరోవైపు సీపీఐ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉత్సవాలను నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు తెలిసింది.

## జీ20 సదస్సును నిర్వహించడం సంతోషంగా ఉంది

కుటుంబం – ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు'.. ప్రపంచం మొత్తం ఒకే కుటుంబం అనే మన ప్రపంచ దృష్టికోణంతో లోతుగా ప్రతిధ్వనిస్తుంది. భారతదేశం జీ20 ప్రెసిడెన్సీ అందరినీ కలుపుకొని, ప్రతిష్టాత్మకంగా, నిర్ణయాత్మకంగా, కార్యాచరణ–ఆధారితంగా ఉంది. మేము గ్లోబల్ సౌత్ అభివృద్ధి ఆందోళనలను చురుకుగా వినిపించాము" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

భారతదేశం కూడా మానవ–కేంద్రీకృతమైన పురోగతికి గొప్ప ప్రాధాన్యతనిస్తుందని మోదీ తెలిపారు. నిరుపేదలకు, క్యూలో ఉన్న చివరి వ్యక్తికి సేవ చేయాలనే గాంధీజీ లక్ష్యాన్ని అనుకరించడం చాలా ముఖ్యమని చెప్పారు. జీ20 సదస్సు సందర్భంగా తాను ప్రపంచ సమాజానికి సంబంధించిన అనేక ప్రధాన అంశాలను కవర్ చేస్తూ 'ఒక భూమి', 'ఒక కుటుంబం', 'ఒక భవిష్యత్తు' సెషన్‌లకు అధ్యక్షత వహించనున్నట్టుగా వెల్లడించారు. బలమైన, స్థిరమైన, కలుపుకొనిపోవడం, సమతుల్య వృద్ధిని పెంచడం వీటిలో ఉన్నాయి."మేము ఎస్‌డీజీల పురోగతిని వేగవంతం చేయడానికి, సుస్థిర భవిష్యత్తు కోసం గ్రీన్ డెవలప్‌మెంట్ ఒడంబడికను, 21వ శతాబ్దానికి బహుపాక్షిక సంస్థలను బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తున్నాము. సాంకేతిక పరివర్తన, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి భవిష్యత్ రంగాలకు మేము అపారమైన ప్రాధాన్యతనిస్తాము. మేము మరింత లింగ సమానత్వం, మహిళా సాధికారత, ప్రపంచ శాంతిని నిర్ధారించడానికి సమిష్టిగా కృషి చేస్తాము. స్నేహం, సహకారం యొక్క బంధాలను మరింతగా పెంపొందించుకోవడానికి నేను పలువురు నాయకులు, ప్రతినిధి బృందాల అధిపతులతో ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహిస్తాను. మా అతిథులు భారతీయ ఆతిథ్యాన్ని ఆస్వాదిస్తారని నాకు నమ్మకం ఉంది. రాష్ట్రపతి సెప్టెంబర్ 9న విందు ఇవ్వనున్నారు. 10న రాజ్‌ఘాట్‌లో గాంధీజీ చిత్రపటానికి నేతలు నివాళులర్పిస్తారు. అదే రోజున ముగింపు వేడుకలో ఆరోగ్యకరమైన 'వన్ ఎర్త్' కోసం సుస్థిరమైన, సమానమైన 'వన్ ఫ్యూచర్', కలిసి 'ఒక కుటుంబం' లాగా ఉండటంపై జీ20 నాయకులు వారి సామూహిక దృష్టిని పంచుకుంటారు." అని మోదీ తెలిపారు.

# ఊహించని పరిణామం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలోనే సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తూనే ఉంది. కాగా ఈ కేసులో తాజాగా సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తర్వాత తీవ్ర స్థాయిలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో నేత వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి. కాగా ఈ కేసులో మాగుంట కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో మరో నిందితునిగా ఉన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ ఇప్పటికే అప్రూవర్‌గా మారిపోగా ఇప్పుడు శ్రీనివాసులు రెడ్డి కూడా అప్రూవర్‌గా మారిపోయారు. శుక్రవారం సాయంత్రం అప్రూవర్‌గా మారిన ఎంపీ ఈ కేసుకు సంబంధించిన కీలక సమాచారాన్ని ఈడీ అధికారులకు అందించినట్టు తెలుస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు రేపిన ఈ ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు ఇప్పుడు మరింత హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ కేసుకు సంబంధించి కీలక పాత్ర పోషించిన సౌత్ గ్రూప్‌లో మాగుంట తండ్రీ కొడుకులు కీలకంగా వ్యవహరించినట్లు తీవ్ర ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఎంపీ మాగుంట, ఆయన కొడుకు రాఘవ ఇద్దరూ అప్రూవర్లుగా మారడంతో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు ఇప్పుడు మరింత ఉత్కంఠగా మారింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో స్పీడ్ పెంచిన ఈడీ అధికారులు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి నగదు బదిలీపై పూర్తి ఫోకస్ పెట్టింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుపై ఈడీ అధికారులు పూర్తి ఫోకస్ పెట్టగా ఇప్పుడు ఎంపీ మాగుంటి అప్రూవర్‌గా మారటం మాత్రం ఊహించని పరిణామమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకూ అప్రూవర్లుగా మారిన వారిలో చాలా మంది సౌత్ గ్రూప్‌నకు చెందిన వారే కావడం ఆలోచించదగిన విషయం. ఈ కేసులో ప్రధానంగా వినిపిస్తున్న ఇండో స్పిరిట్ కంపెనీలో కీలక భాగస్వామ్యం మాగుంటదే కావటం గమనార్హం. అయి అప్రూవర్‌గా మారిన మాగంటి ఈడీకి ఏమేం సమాచారం ఇచ్చారు..? ఎవరెవరి గురించి బయటపెట్టారు..? అనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## మోదీ - జో బైడెన్ ముఖాముఖి భేటీ

బ్రిటన్, అమెరికాతో పాటు యూరోపియన్ యూనియన్ దేశాలు ఇందులో సభ్యులుగా కొనసాగుతున్నాయి. ఈ సమావేశంలో పాల్గొనడానికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీలో ల్యాండ్ అయ్యారు. అమెరికా అధ్యక్షుడి అధికారిక విమానం ఎయిర్ ఫోర్స్ వన్.. కొద్దిసేపటి కిందటే ఢిల్లీలో దిగింది. ఈ నెల 10వ తేదీ వరకూ ఆయన భారత్‌లోనే ఉంటారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వైపాక్షిక సమావేశాలతో పాటు జీ20 సమ్మిట్‌లో పాల్గొంటారు.తన పర్యటనలో భాగంగా జో బైడెన్ శుక్రవారం సాయంత్రం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశం అయ్యారు.

నంబర్ 7, లోక్ కల్యాణ్ మార్గ్‌కు చేరుకున్న బైడెన్‌కు మోదీ ఘన స్వాగతం పలికారు. ఆయన కారుకు ఎదురెళ్లి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య పలు అంశాలు చర్చకు వచ్చాయి. పలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశారు.జీఈ జెట్ ఇంజిన్లు, న్యూక్లియర్ టెక్నాలజీని ఇచ్చిపుచ్చుకోవడానికి ఉద్దేశించిన ఒప్పందాలపై ఇరు దేశాల అధికారులు సంతకాలు చేశారు. భారత పౌరులకు మరిన్ని హెచ్1 బీ వీసాలను మంజూరు చేయడానికీ జో బైడెన్ అంగీకరించారు. దీనిపై తక్షణ చర్యలను తీసుకుంటామని హామీ ఇచ్చారు.హెచ్1 బీ వీసా కోటాల పెంపునకు సంబంధించిన ఉత్తర్వులను త్వరలోనే జారీ చేస్తామని జో బైడెన్ హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. తన భారత పర్యటనలో భాగంగా బైడెన్.. శనివారం ఉదయం రాజ్‌ఘాట్‌ను సందర్శిస్తారు. జాతిపిత మహాత్మా గాంధీ సమాధికి నివాళి అర్పిస్తారు. అనంతరం ప్రగతి మైదాన్‌కు బయలుదేరి వెళ్తారు.

# నన్ను కట్టడి చేయలేరు కేసీఆర్‌ను చూసి నేర్చుకున్నా

తనకు ఎదురవుతోన్న ప్రొటోకాల్ వివాదంపైన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎక్కడ ఉన్నా తెలంగాణతో బంధం మరిచిపోనన్నారు. సీఎం కేసీఆర్ సీనియర్ నేత అని పవర్ ఫుల్ లీడర్ అంటూ గవర్నర్ కొనియాడారు. నాలుగేళ్లుగా సీఎం కేసీఆర్ పాలన చూస్తున్నానని తెలిపారు. సీఎం కేసీఆర్‌తో ఎలాంటి దూరం లేదని దూరం గురించి పట్టించుకోనన్నారు. తన దారి తనదే అంటూ కీలక కామెంట్లు చేశారు. ఛాలెంజ్‌లకు, పంతాలకు భయపడే వ్యక్తిని కానన్నారు. తన బాధ్యతలు, విధులను సమర్థవంతగా నిర్వర్తిస్తూ గవర్నర్‌గా నాలుగేళ్ల కాలం పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఇదిలా ఉంటే కోర్టు కేసులకు, విమర్శలకు భయపడే రకం కాదన్న గవర్నర్ ప్రొటోకాల్ ఉల్లంఘనతో తనన కట్టడి చేయలేమని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రజలకు సేవ చేయడానికి వచ్చానని తాను రాజకీయాలు చేయడం లేదన్నారు. ప్రభుత్వంతో వివాదం పెట్టుకునే ఉద్దేశం గానీ కొట్లాడాలన్న ఆలోచన గానీ లేదని స్పష్టం చేశారు గవర్నర్. ప్రజలకు ఎంతో సేవ చేయాలని ఉంది కానీ గవర్నర్ ఆఫీస్‌కు లిమిట్ ఉంద్నారు. ప్రజలకు సేవ చేయడం తప్ప తనకు పొలిటికల్ ఎజెండా లేదని స్పష్టం చేశారు. తనది మోసం చేసే తత్వం కాదని కన్నింగ్ మెంటాల్టి అంతకన్నా కదని చెప్పుకొచ్చారు. పీపుల్ ఫ్రెండ్లీ గవర్నర్‌గా ఉండాలని అనుకుంటాని చెప్పుకొచ్చారు గవర్నర్. తాను పుదిచ్చేరికి కూడా గవర్నర్‌గా ఉన్నానని అయినా తెలంగాణ ప్రజల కోసమే ఎక్కువ సమయం వెచ్చిస్తున్నట్టు గవర్నర్ చెప్పుకొచ్చారు. అయితే తెలంగాణలోని జిల్లాలకు వెళ్తే ఐఏఎస్ అధికారులెవ్వరూ రారని ఒకింత అసహనం వ్యక్తం చేశారు. కానీ పుదుచ్చేరిలో అలా కాదని చెప్పుకొచ్చారు. తనకు గౌరవం ఇస్తారా తన పనిని గుర్తిస్తారా? అనేది తనకు అవసరం లేదని గవర్నర్ చెప్పుకొచ్చారు. ఆర్టీసీ బిల్లుపై అనవసర కాంట్రవర్సీ జరిగిందన్నారు గవర్నర్ కోట ఎమ్మెల్సీలపై ప్రభుత్వం కేటగిరి పూర్తిగా స్పష్టత ఇవ్వలేదన్నారు. గవర్నర్ కోట ఎమ్మెల్సీ అనేది పొలిటికల్ నామినేషన్ కాదంటూ కీలక కామెంట్స్ చేశారు గవర్నర్.

### 'గడప గడపకూ' కార్యక్రమం

# ముగింపునకు వేళాయె.?

ఈనెల ఒకటవ తేదీనే ఈ సమావేశం నిర్వహించాలనుకున్నప్పటికీ.. 2వ తేదీ నుంచి సీఎం జగన్ లండన్ పర్యటన ఉండడంతో హడావుడి అవుతుందని భావించి వాయిదా వేశారు. అయితే ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారా లేదా అనే దానిపై మాట్లాడనున్నారు.

### ఎమ్మెల్యేలు, నియోజవర్గ ఇంఛార్జీలతో సీఎం సమావేశం

చాలా మంది ఎమ్మెల్యేలు ఇంకా వారి నియోజ కవర్గాల్లో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని పూర్తి చేయలేదని తెలుస్తోంది. రెండు, మూడు వారాల సమయం దొరికితే వారిలో కొంత మంది అయినా పూర్తి చేయగలరనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించాలనుకున్నారు. ఎమ్మెల్యేలలతో పాటు ఇంఛార్జీలు వారి నియోజక వర్గాల్లో ఈ కార్యక్రమాన్ని ఎంత మంది పూర్తి చేశారనే దానిపై ఐ ప్యాక్ సంస్థ ప్రతినిధులు ఇప్పటికే నివేదికలు సిద్ధం చేశారు. మరోవైపు పార్టీ ప్రాంతీయ సమన్వయ కర్తలు, సామాజిక మాధ్యమ బృందాలు, విజిలెన్స్ ఇలా పలు కోణాల్లో నివేదికలు సిద్ధం చేయించారు. వీటన్నింటినీ క్రోడీకరించి తుది నివేదికను సమావేశంలో సీఎం ప్రకటించనున్నారు.

### కొత్త కార్యక్రమానికి ప్రకటన చేయబోతున్నట్లు సమాచారం

అయితే దీని ఆధారంగానే ఏయే ఎమ్మెల్యేలు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో సరిగ్గా తిరగలేదనేది తేల్చి చెప్పబోతున్నారు. తిరగని వారి స్థానంలో ఆయా నియోజక వర్గాలకు కొత్తగా పార్టీ సమన్వయకర్తలను నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు ఈ నెలతో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని అధికారికంగా నిలిపి వేయబోతున్నట్లు సమాచారం. అలాగే రాబోయే ఎన్నికలకు పార్టీ తరపున చేపట్టబోయే కొత్త కార్యక్రమానికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది.

### కేంద్రం నిర్ణయానికి అనుగుణంగానే

రాష్ట్రంలో ఎన్నికలతో పాటుగా దేశ వ్యాప్తంగా జరిగే ఎన్నికలపై కూడా ఇప్పుడు పెద్ద చర్చే జరుగుతుంది. ఎన్నికలకు సంబంధించిన వ్యవహారంలో కేంద్రం తీసుకునే నిర్ణయానికి వైఎస్ఆర్ సీపీ కూడా కట్టుబడి ఉంటుందని పార్టీ వర్గాలు అంటున్నాయి. అందులో భాగంగానే జమిలి ఎన్నికలు జగన్ సై అంటారని, విదేశీ పర్యటన నుంచి తిరిగొచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పార్టీ వర్గాలతో ప్రత్యేకంగా సమావేశం జరుగుతుందని చెబుతున్నారు. అయితే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు మరో ఏడు నెలలు సమయం ఉంది. అయినప్పటికి ఏడాది ముందు నుంచే ఎన్నికలకు సంబందించిన ఫీవర్ రాష్ట్రంలో పెరిగిపోయింది. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధంతో పాటుగా, దాడులు, ప్రతి దాడులు కూడా పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా అవసరం అయితే ముందుగానే ఎన్నికలకు వెళ్లేందుకు కూడా అవకాశాలు లేకపోలేదనే ప్రచారం కూడా పార్టీ లో జరుగుతుంది.

# పల్లాపై కేటీఆర్ గుస్సా

అధిష్ఠానం అభ్యర్థుల జాబితాను ప్రకటించగా టికెట్ ఆశించి భంగపడ్డ ముఖ్యనేతలు, సిట్టింగులు అసంతృప్తితో రగిలిపోతున్నారు. అయితే వాళ్లందరినీ బుజ్జగించే పనిలో పడ్డారు ముఖ్య నేతలు. అయితే.. అధిష్ఠానం నాలుగు స్థానాలను హోల్డ్‌లో పెట్టగా.. అందులో జనగామ పరిస్థితి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. జనగామలో సిట్టింగ్ అయిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిపై భూకబ్జా ఆరోపణలుండగా, ఆ టికెట్‌ను ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆశిస్తున్నట్టు సమాచారం. వీరితో పాటు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి కూడా టికెట్ ఆశిస్తున్నట్టు సమాచారం. దీంతో ఈ నియోజకవర్గంలో ఎవరికి వారు తమ బలగాలను పెంచుకునేందుకు.. తమ అనుచరులతో విడివిడిగా సమావేశమవుతున్నారు. ఇటు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి నేరుగా జనాల్లోకి వెళ్లి ప్రచారం చేసుకుంటుంటే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాత్రం కార్యకర్తలతో భేటీ అవుతూ బలం కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో ఓసారి పల్లాను కలిసేందుకు వచ్చిన జనగామ కార్యకర్తలు ముత్తిరెడ్డికి అడ్డంగా దొరికిపోగా ఈ విషయాన్నే నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. అదొక్కటే కాకుండా బయటకు తెలవకుండా చాలా భేటీలు జరుగుతున్నట్టు సమాచారం. అయితే ఈ విషయం ఇప్పుడు మంత్రి కేటీఆర్ దృష్టికి వచ్చింది. అమెరికా నుంచి వచ్చిన కేటీఆర్ ఇప్పటికే వాళ్లతో విడివిడిగా చర్చలు జరుపుతున్నట్టు సమాచారం.

ఇంతలోనే జనగామ మండలం నిడిగొండలో ఓ కల్యాణ మండపంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి వర్గీయులు రహస్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు కూడా హాజరయ్యాయి. కాగా హైదరాబాద్ పల్లా రాజేశ్వర్ రెడ్డి బయలుదేరగా ఈ విషయం తెలిసిన కేటీఆర్ వెంటనే ఫోన్ అందుకుని కాల్ చేశారు. ఏం పల్లా అన్నా గిట్లే ఉంటదా గిదేనా పద్ధతి ఇలా చేయటం ఏ మాత్రం కరెక్ట్ కాదు అంటూ తన అసహనాన్ని మొత్తం వెల్లగక్కినట్టు తెలుస్తోంది. ఆ సమావేశానికి మాత్రం హాజరుకావొద్దని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్టు కూడా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో చేసేదేమీ లేక పల్లా రాజేశ్వర్ రెడ్డి సమావేశానికి వెళ్లకుండా వెనక్కి వచ్చేశారు. ఇదిలా ఉంటే అక్కడ సమావేశానికి రమ్మని చెప్పి అర్ధాంతరంగా వస్తలేనని చెప్పటంతో అక్కడికి చేరుకున్న కార్యకర్తలంతా అసహనం వ్యక్తం చేశారంటా. అయితే జనగామ అభ్యర్థిని ప్రకటించే వరకు పల్లా రాజేశ్వర్ రెడ్డి గానీ, ముత్తిరెడ్డి గానీ శ్రేణులతో రహస్య సమావేశాలు నిర్వహించవద్దని కేటీఆర్ స్ట్రిక్ట్‌గా వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం.

## బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే

దోచుకుంటున్న బీఆర్ఎస్‌పై కేంద్రంలోని బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. బండి సంజయ్, కిషన్‌రెడ్డి, అరవింద్‌ను తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు రేవంత్‌రెడ్డి. ఎంపీ అరవింద్ కూడా మోడీ చెప్పింది తప్ప ఇంకేమీ చేయలేరన్నారు. కాంగ్రెస్ నేతలపై ఈడీ, సీబీఐ కేసులు పెట్టిన బీజేపీ కేసీఆర్‌పై ఎందుకు పెట్టలేదని నిలదీశారు రేవంత్‌రెడ్డి. కేసీఆర్ ఏమైనా సత్యహరిశ్చంద్రుడా? మహాత్ముడా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.శాండ్, ల్యాండ్, మైన్ అన్ని దందాల్లో బీఆర్ఎస్ నేతలే ఉన్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలకు బీఆర్ఎస్, కేసీఆరే కారణమని మండిపడ్డారు రేవంత్‌రెడ్డి. కేసీఆర్ లక్ష కోట్లు దాచుకున్నారని వచ్చే ఎన్నికల్లో ఒక్కో ఎమ్మెల్యేకు 50కోట్ల రూపయాలు ఖర్చు చేసి గెలిపంచుకోవాలని ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ ఐదే వేల కోట్లు ఖర్చు చేయాలని చూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఏడున్నర లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని రాష్ట్రంలో పుట్టబోయే బిడ్డపై కూడా లక్షన్నర అప్పు ఉందని చెప్పారు రేవంత్‌రెడ్డి. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ మాజీ నేత ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వినయ్‌రెడ్డితోపాటు ఆర్మూర్ నియోజకవర్గంలో బీజేపీకి చెందిన దాదాపు 500 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆర్మూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ధీటుగా పోరాడేది వినయ్‌రెడ్డి మాత్రమే అన్నారు రేవంత్‌రెడ్డి. అందుకే వినయ్‌రెడ్డిని స్వయంగా తానే పార్టీలోకి ఆహ్వానించానని చెప్పారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆర్మూర్‌కు చేసింది ఏమీ లేదన్నారు రేవంత్‌రెడ్డి. జమిలి ఎన్నికల పేరుతో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని చూస్తున్నాయన్నారు రేవంత్‌రెడ్డి. ఇద్దరు కాదు వంద మంది వచ్చినా కాంగ్రెస్‌ను ఏం చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ఆర్మూర్ గడ్డపైకి వచ్చి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు రేవంత్‌రెడ్డి. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని మట్టికరిపించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## రెండు నియోజకవర్గాలకు టీడీపీ కొత్త ఇంఛార్జ్‌లు

నియోజకవర్గానికి, కడప నియోజకవర్గానికి ఇంఛార్జ్‌లను నియమిస్తున్నట్లు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.కడప అసెంబ్లీ నియోజకవర్గానికి మొన్నటి వరకు అమీర్‌బాబు ఇంఛార్జ్‌గా ఉన్నారు ఆయన స్థానంలో మాధవీరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అలాగే గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గానికి 2019 ఎన్నికల తర్వాత ఇంఛార్జ్ లేకుండా పోయారు. ఆ ఎన్నికల్లో ప్రత్తిపాడు నుంచి పోటీ చేసిన డొక్కా మాణిక్య వరప్రసాద్ టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరారు. అప్పటి నుంచి అక్కడ పార్టీ బాధ్యతలు ఎవరికీ అప్పగించలేదు ఇప్పుడు రిటైర్డ్ ఐఏఎస్ బి.రామాంజనేయులను నియమించారు. తాజాగా ఇంఛార్జ్‌లను నియమించిన రెండు నియోజకవర్గాలు కీలకమైనవి. ప్రత్తిపాడు నుంచి మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే కడప నియోజకర్గం నుంచి డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో టీడీపీ వరుసగా సమీక్షలు నిర్వహించి వీరికి బాధ్యతలు అప్పగించింది. కడప బాధ్యతలు అప్పగించిన మాధవిరెడ్డి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి సతీమణి.

## ఎమ్మెల్యే రాములు నాయక్ ఘాటు వ్యాఖ్యలు

**ఖమ్మం** ఖమ్మం జిల్లా వైరాలో ఎమ్మెల్యే రాములు నాయక్ ఘాటు వ్యాఖ్యలు చేసారు. దళిత బందు లబ్ధిదారుల ఎంపికలో మంత్రి జోక్యం చేసుకోవడం ఎంతవరకు కరెక్టని అయన ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా తన విధులను ఆటంకపరిచే హక్కు ఎవరికీ లేదు. మంత్రి తన నియోజకవర్గంలో వేలు పెడితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. కెసిఆర్ కేటీఆర్ రాజు యువరాజు అయితే సామంత రాజు మాత్రం తనపై కక్ష సాధిస్తున్నారని ఆరోపించారు. పువ్వాడ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు.

# రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు

**చిత్తూరు** చిత్తూరు జిల్లా నగరి మండలం ధర్మాపురం వద్ద శుక్రవారం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. ఘటనలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. తిరుపతి నుండి చెన్నై వెళ్తున్న సిమెంట్ లోడ్ లారీ, రోడ్డుపై పెయింటింగ్ పనులు చేస్తు ఆగి ఉన్న టాటా ఏస్ వాహనాన్ని ఢీ కొట్టి ఎదురుగా వస్తున్న తిరుపతి వైపు వెళ్తున్న టూవీలర్ను, కారు ని వేగంగా ఢీకొట్టింది. దాంతో టూ వీలర్ లో ప్రయాణిస్తున్న నలుగురు లో నగరి మండలం మిట్టపాలెం చెందిన భూపాల్, అతని ఇద్దరు కుమారులు నితిన్, ఉమేష్ స్పాట్లో చనిపోయారు. భూపాల్ భార్య లీలావతిని తీవ్ర గాయాలు అవ్వడంతో తిరుపతికి తరలించారు. రోడ్డు పని చేస్తున్న వేలూరు కు చెందిన కన్నన్ కుడా స్పాట్లో చనిపోయాడు. కారులో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. రోడ్డు పనిచేస్తున్న ఐదు మందిలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. .

# నెల్లూరు జిల్లా కావలి మున్సిపాలిటీ పరిధిలో ఉద్రిక్తత...!

**నెల్లూరు** నెల్లూరు జిల్లా కావలి లో శుక్రవారం ఉద్రిక్తత నెలకొంది. రాజకీయ పార్టీల ఫ్లెక్సీల వ్యవహారం ముదిరింది. గురువారం అర్థరాత్రి నుంచి కావలిలో టీడీపీ ఫ్లెక్సీలు మున్సిపల్ సిబ్బంది తొలగించారు. తమ ఫ్లెక్సీలనే తొలగించడమేంటని సిబ్బందిని టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. టీడీపీ నాయకులు అడ్డుకోవడంతో మున్సిపల్ సిబ్బంది వెనుదిరిగారు. మరోసారి ఉదయం 5.30 గంటలకు టీడీపీ ఫ్లెక్సీలనే తొలగిస్తుండడంతో ఉద్రిక్తత నెలకొంది. తొలగిస్తే అన్ని పార్టీల ఫ్లెక్సీలు తొలగించాలని టీడీపీ నేతల డిమాండ్ చేసారు. మరోసారి ఫ్లెక్సీలు తొలగిస్తే గొంతు కోసుకుంటానంటూ ఒక నేత హెచ్చరించాడు.

## హోంగార్డు రవీందర్ మరణం అత్యంత విషాదకరం

**- రవీందర్ చావుకు ముమ్మాటికీ కేసీఆర్ సర్కార్ దే బాధ్యత**

**హైదరాబాద్** హోంగార్డు రవీందర్ మరణం అత్యంత విషాదకరం. రవీందర్ చావుకు ముమ్మాటికీ కేసీఆర్ సర్కార్ దే బాధ్యత అని ఎంపి బండి సంజయ్ అన్నారు. సకాలంలో జీతాలిస్తే ఈ దుస్థితి వచ్చేది కాదు. రాష్ట్ర ప్రభుత్వం పై హత్యా నేరం కేసు నమోదు చేయాలి. రవీందర్ ఘటనకు సంబంధించిన సీసీ పుటేజీ దృశ్యాలను బయటపెట్టాలి. రవీందర్ ను వేధించిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలు తీసుకోవాలి. రవీందర్ కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వడంతోపాటు వారిని అన్ని విధాలా ఆదుకోవాలని అయన డిమాండ్ చేసారు.

# తండ్రీ పేరు చెప్పుకోని చంద్రబాబు

**మచిలీపట్నం** నలభై ఏళ్లలో తన తండ్రి ఎవరో ఒక్కసారి కూడా చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో చంద్రబాబు వున్నాడు. ప్రతి క్షణం లక్ష సార్లు నేను రాజశేఖర్ రెడ్డి కొడుకుని, విజయమ్మ కొడికిని అని చెప్పుకున్నాడు జగన్మోహన్ రెడ్డని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. ఇప్పుడేదో క్రొత్తగా నేను హిందువుని అని అంటున్నాడు కానీ తల్లిదండ్రులు చనిపోతే తల కొరివి పెట్టని వాడు నెత్తి మీద వెంట్రుకలు కూడా తియలేని వాడు చంద్రబాబు, రామారావు అల్లుడిని అని చెప్పుకుంటున్నాడు చంద్రబాబని అన్నారు.ఎన్ టి ఆర్ నీ వెన్నుపోటు పొడిచి పార్టీని కూలదొసి అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన వ్యక్తి చంద్రబాబు. రాజకీయాల్లో ఇలాంటి వ్యక్తులు వుండకూడదు అని అనే విధంగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు.

## యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్ల ఆందోళన

**హైదరాబాద్** తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ సంఘం ఆద్వర్యంలో కాంట్రాక్ట్ టీచర్లు అందోళనకు దిగారు. రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిజాం కాలేజ్ లో ఆందోళన చేసారు. గన్ పార్క్ వద్దకు ర్యాలీగా వెళ్లిన వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళన చేస్తున్న వారిని అరెస్ట్ చేసారు. 12 యూనివర్సిటీ లలో పెన్ డౌన్ లో భాగంగా గన్ వరకు ర్యాలీకి పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వాన్ని అనేక రకాలుగా విజ్ఞప్తి చేసినా.. తమను ఎందుకు రెగ్యులరైజ్ చేయడం లేదు.

సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని..అమలు చేయడం లేదు. ఎంతో మందికి పాఠాలు చెప్పాం.. గొప్ప వారు అయ్యారు.. పోలీసులు అయ్యారు ఇపుడు ఆ పోలీసుల చేత మమ్మల్ని అరెస్ట్ చేయిస్తున్నారు. ఇంత దారుణమా.. మాకు న్యాయం చేయాలని వారన్నారు. ఎన్నికల వరకు మా హామీని నెరవేర్చలేదు..ఇంకెప్పుడు చేస్తారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల ను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేసారు.

# మహిళలు సాధికారత సాధించాలి

**నరసాపురం** నరసాపురం బస్ స్టాండ్ ఎదురుగా మెప్మా వారి ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్ ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలందరూ సాదికారత సాధించాలని, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా ఎదగాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని అన్నారు. .దానిలో బాగంగా స్వయం సహాయక సంఘలకు రుణాలు ఇవ్వడంమే కాకుండా అనేకరకాలుగా ప్రభుత్వం సహకారం అందిస్తుందని ప్రసాద్ రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ. మున్సిపల్ కమిషనర్ డా.వెంకటేశ్వరరావు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా, సౌదీ, అమెరికా మెగా చర్చలు

**న్యూఢిల్లీ :** పెరుగుతున్న చైనా ప్రభావాన్ని అడ్డుకునేందుకు అగ్రదేశం అమెరికా, భారత్ పావులు కదుపుతున్నాయి. రైల్, ఓడరేవుల మెగా డీల్‌పై అమెరికా, సౌదీ అరేబియా, భారత్, ఇతర దేశాలు చర్చలు జరుపుతున్నట్టు రాయిటర్స్ శుక్రవారం ప్రకటించింది. దీనిపై అమెరికన్ న్యూస్ లెటర్ ఆక్సియోస్ కథనాన్ని నివేదించింది. సౌదీ అరేబియా, ఇజ్రాయిల్ మధ్య 2024కి ముందే సాధారణీకరణ ఒప్పందాన్ని పూర్తి చేయాలని బైడెన్ అడ్మినిస్ట్రేషన్ భావిస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా లెవాంట్, గల్ఫ్ లోని ఇతర అరబ్ దేశాలను కలుపుతుందని భావిస్తున్నారు. గల్ఫ్ లోని ఓడరేవుల ద్వారా భారతదేశాన్ని కూడా ఈ ప్రాజెక్టుతో అనుసంధానించనున్నారు.భారత్, ఇజ్రాయిల్, అమెరికా,యూఏఈ సభ్యదేశాలుగా ఉన్న ఐ2యూ2 సమావేశంలో ఈ ప్రాజెక్టు ఆలోచన వచ్చింది. మిడిల్ ఈస్ట్ లో మౌళిక సదుపాయాల గురించి చర్చించడానికి, ఆ ప్రాంతంలో చైనా ప్రాబల్యం పెరుగుదలకు ధీటుగా ఐ2యూ2 ఫోరమ్ 2021లో ఏర్పాటైంది. ఈ ప్రాంతాలను రైల్వే ద్వారా అనుసంధానించాలనే ఆలోచనను ముందుగా ఇజ్రాయిల్ లేవనెత్తింది. ఈ ప్రాజెక్టులో భారత నైపుణ్యాన్ని ఉపయోగించాలని ఈ ఆలోచన చేసింది. ఈ దేశాలతో పాటు ఇందులో సౌదీ అరేబియా భాగస్వామ్యాన్ని బైడెన్ అడ్మినిస్ట్రేషన్ విస్తరించింది. చైనా బెల్ట్ అండ్ రోడ్ విజన్ ను అడ్డుకునేందుకు ఈ దేశాలు ఈ మెజా ప్రాజెక్టుపై ఆలోచన చేస్తున్నాయి.ఈ మేజర్ రైల్వే ప్రాజెక్టు ద్వారా గల్ఫ్, అరబ్ దేశాలను అనుసంధానం చేయడానికి భారత్, యూఏఈ, సౌదీతో అమెరికా రైల్వే ఒప్పందం చేస్తున్న తరుణంలో దీనిపై వైట్‌హౌజ్ ప్రతినిధి జెక్ సుల్లివన్ మాట్లాడుతూ.. దీనిపై ప్రస్తుతం నేను ఏం ధృవీకరించలేదనని.. మేము మా భాగస్వామ్య సభ్యదేశాలతో కలిసి కృషి చేస్తాం. భారతదేశం నుంచి మిడిల్ ఈస్ట్, ఐరోపా కనెక్టివిటీ చాలా ముఖ్యమైందని, ఇందులో అన్ని దేశాలు ఆర్థిక, వ్యూహాత్మక ప్రయోజనాలు పొందుతాయని అన్నారు.

# గీతా ఆర్ట్స్ నుంచి కోటబొమ్మాళి పిఎస్







'భలే భలే మగాడివోయ్', 'గీత గోవిందం' 'టాక్సీవాలా', 'ప్రతి రోజు పండగే', 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' లాంటి అనేక విజయవంతమైన సినిమాలను నిర్మించిన గీతా ఆర్ట్స్ సంస్థ మంచి పేరు తెచ్చుకుంది. ఇప్పుడు తాజాగా మలయాళంలో సూపర్ హిట్ అయినా 'నాయాట్టు' అనే సినిమాని తెలుగులో 'కోట బొమ్మాళి పిఎస్' పేరుతో రీమేక్ తీసి విడుదల చేస్తున్నారు. ఈ సినిమాకి నిర్మాతలుగా బన్నీ వాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు.ఈ తెలుగు రీమేక్ లో సీనియర్ నటుడు శ్రీకాంత్ మేక ప్రధాన పాత్రలో కనిపిస్తుండగా, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో నటిస్తోంది. అలాగే రాహుల్ విజయ్ , శివాని రాజశేఖర్ లు కూడా రెండు కీలక పాత్రల్లో కనపడనున్నారని తెలిసింది.

ఈ సినిమా మోషన్ పోస్టర్ ఆమధ్య విడుదల చేశారు, అది కొంచెం ఆసక్తిని పెంచింది. అయితే ఈ ప్రచారాలని కొంచెం ఎక్కువ చెయ్యాలని తలచి, ఈ సినిమా నుండి ఒక పాటను విడుదల చెయ్యాలని నిర్మాతలు భావించారు.అందుకోసమని ఒక ప్రత్యేక పాటని ఈ సినిమా నుండి ఈ నెల అంటే సెప్టెంబర్ 11న విడుదల చేయను న్నారని ప్రకటించారు. అయితే ఈ పాట శ్రీకాకుళం యాసలో వుండే ఒక ఆసక్తికర పాట అని, పూర్తిస్థాయి ఫోక్ సాంగ్ తో వస్తున్న ఈ పాట ప్రేక్షకుల్ని అలరిస్తుందని చెపుతున్నారు దర్శకర్మాతలు. 'జోహార్', 'అర్జున ఫాల్గుణ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపునందుకున్న తేజ మార్నిఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు.

# సలార్ విడుదల మరింత ఆలస్యం




దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో వస్తున్న ప్రభాస్ మూవీ సలార్' సినిమా ఈనెలలో విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు నిరవధికంగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. కొత్త విడుదల తేదీ ఎపుడు అన్నది ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి వుంది. అయితే ఈ సినిమా ఎందుకు వాయిదా వేశారు అనే దాని మీద ఒక క్లారిటీ వచ్చింది. ఇంతకీ ఆ కారణం ఏంటో తెలుసా, ఈ సినిమాకి గ్రాఫిక్స్ వర్క్ అవకపోవటమే విడుదలకి జాప్యం అని తాజా సమాచారం ప్రకారం తెలిసింది. ఈ సినిమాలో గ్రాఫిక్ వర్క్ చాలా ఉందని, అది చేసి ఇవ్వటంలో జాప్యం జరిగిందని తెలుస్తోంది. మామూలుగా సినిమా గ్రాఫిక్ వర్క్ విడుదల తేదీకి ముందుగా అంటే ఒక నెల రోజులు ముందుగా ఆ పనులు పూర్తయిపోవాలి. ఎందుకంటే అందులో మళ్ళీ కరెక్షన్స్ ఏమైనా ఉంటే చెపుతారు, దాన్ని కూడా విడుదలకి ముందుగానే చేసే విధంగా ఉండాలి కాబట్టి, ఈ గ్రాఫిక్ వర్క్ అంతా కూడా నెలరోజుల ముందుగానే చేసేస్తారు. అయితే ఇప్పుడు ఈ 'సాలార్' మూవీకి వచ్చేసరికి ఈ గ్రాఫిక్ వర్క్ పని ఇంకా పూర్తి కాలేదు. గ్రాఫిక్ టీము నిరంతరం పని చేస్తున్నా కూడా ఆ వర్క్ ఈ నెల 15వ తేదీకి అవుతుందని, అయితే అప్పుడు మళ్ళీ అందులో కరెక్షన్స్ చెపితే అది విడుదలకి ముందు అవదు అని, అందుకనే తొందర పడటం ఎందుకని చిత్ర యూనిట్ ఈ సినిమాని వాయిదా వేశారని తెలుస్తోంది. ఇందులో శృతి హాసన్ కథానాయిక కాగా, శ్రియ రెడ్డి , మలయాళం నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ , జగపతి బాబు కూడా వున్నారు. ఒకసారి వాయిదా పడ్డాక ఇప్పుడు మళ్ళీ కొత్త విడుదల తేదీ ప్రకటించాలంటే అది హిందీ మార్కెట్ ని బట్టి ఉంటుంది అని కూడా తెలిసింది. ఎందుకంటే ఈ సినిమాకి హిందీ మార్కెట్ కూడా చాలా ప్లస్ కాబట్టి, హిందీ డిస్టిబ్యూటర్స్ తో చర్చించి కొత్త విడుదల తేదీని ప్రకటించే అవకాశం వుంది అని తెల్సింది.

# జవాన్ సినిమా కలెక్షన్ల వేట




షారుఖ్ ఖాన్ , తమిళ దర్శకుడు అట్లీ కాంబినేషన్ లో వచ్చిన 'జవాన్' శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా విడుదలైంది. ఒక్క హిందీలోనే కాకుండా దక్షిణాది భాషలన్నింటిలోనూ భారీగా విడుదల చేశారు ఈ సినిమాని. ఇందులో నయనతార, విజయ్ సేతుపతి , దీపికా పడుకోన్, ప్రియమణి ఇలా చాలామంది నటీనటులు వున్నారు. ఈ సినిమాకి చాలా హైప్ కూడా వచ్చింది. అలాగే ఈ సినిమా ఒక పైసా వసూల్ సినిమా ని, మాస్ ఎంటర్ టైనర్ అని ఈ సినిమా మొదటి రోజు కలెక్షన్స్ కూడా రికార్డు స్థాయిలో వుంటాయని ట్రేడ్ అనలిస్ట్లు ఊహించారు. అందరి ఊహలకు అనుకున్నట్టుగానే ఈ సినిమా మొదటి రోజు రికార్డు కలెక్షన్స్ సృష్టించి ఒక కొత్త రికార్డు నెలకొల్పింది. ఇంతకు ముందు విడుదలైన సన్నీ డియోల్ నటించిన 'గదర్ 2' , షారుఖ్ ఖాన్ సినిమా 'పఠాన్' కలెక్షన్స్ ని మించి 'జవాన్' మొదటి రోజు కలెక్షన్స్ వున్నాయి. ఇప్పటివరకు ఏ సినిమా కూడా మొదటి రోజు ఇంత కలెక్షన్స్ సాధించలేదు అనేంతగా ఈ 'జవాన్' సినిమా సాధించని అని చెపుతున్నారు. మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం 'జవాన్' సినిమా మొదటి రోజు సుమారు రూ.75 కోట్ల రూపాయల నెట్ కలెక్టు చేసిందని, ఇందులో తమిళ, తెలుగు భాషల నుంచి చెరో రూ.5 కోట్ల వరకు కలెక్టు చేసిందని ట్రేడ్ అనలిస్ట్లు చెపుతున్నారు. అంటే ఇంతవరకు ఏ సినిమా ఇలా మొదటి రోజు ఇంత పెద్ద మొత్తంలో కలెక్టు చెయ్యలేదని కూడా అంటున్నారు. షారుఖ్ ఖాన్ 'పఠాన్' మొదటి రోజు రూ.57 కోట్లు కలెక్టు చేసిందని, 'వార్' సినిమా రూ.53 కోట్లు కలెక్టు చేస్తే, 'కెజిఫ్' రూ.54 కోట్లు కలెక్టు చేసిందని ఈమధ్యనే విడుదలైన 'గదర్ 2' రూ.40 కోట్లు కలెక్టు చేసినట్టుగా చెపుతున్నారు.'జవాన్' రెండో రోజు కూడా కలెక్షన్స్ బాగుంటాయని ఆశిస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికి చూస్తున్న అడ్వాన్స్ బుకింగ్స్ బట్టి ఈ సినిమా రెండో రోజు కూడా రికార్డు కలెక్షన్స్ వుంటాయని అనుకుంటున్నారు. ఈ విధంగా చూసుకుంటే రేపు శని, ఆదివారాలు కూడా ఈ సినిమా కలెక్షన్స్ విపరీతంగా వుండే అవకాశం వుంది అని చెపుతున్నారు. 'జవాన్' సినిమా షారుఖ్ ఖాన్ కి కెరీర్ బెస్ట్ అవుతుందని కూడా అంటున్నారు. ఇక నయనతార మొదటిసారిగా ఇంత పెద్ద విజయంతో హిందీలో ఆరంగేట్రం చేసింది.

# యూట్యూబ్‌లో రికార్డు సృష్టించిన శ్రీమంతుడు

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రధాన పాత్రలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం శ్రీమంతుడు కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ మూవీ 2015 ఆగష్టు 7న విడుదలై సంచలన విజయం నమోదు చేసుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద ఏకంగా 140 కోట్లు కలెక్ట్ చేసింది. ఇక ఈ సినిమాతోనే గ్రామాలను దత్తత తీసుకోవడం పాపులర్ అయ్యింది. ఇదిలా ఉండగా.. ఈ చిత్రం అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. ఈ మూవీ యూట్యూబ్‌లో రికార్డు సృష్టించింది. తాజాగా ఈ మూవీ యూట్యూబ్‌లో 200 మిలియన్స్ (20కోట్ల) వ్యూస్ దాటినట్లు మేకర్స్ సోషల్ మీడియాలో వెల్లడించారు. అయితే ఇందులో విశేషం ఏంటంటే యూట్యూబ్‌లో 200 మిలియన్ల వ్యూస్ దక్కించుకున్న తొలి తెలుగు చిత్రంగా శ్రీమంతుడు రికార్డు కొట్టింది. దీంతో మహేశ్ బాబు ఫ్యాన్స్ సోషల్ మీడియాలో ఫుల్ ఖుషి అవుతున్నారు. శ్రీమంతుడు మూవీ ఇప్పుడు కూడా రికార్డు సృష్టించిందని పోస్టులు చేస్తున్నారు. ఈ సినిమాలో శృతి హాసన్ హీరోయిన్‌గా నటించింది. జగపతి బాబు, సుకన్య, రాహుల్ రవీంద్రన్, పూర్ణ, సనమ్ శెట్టి కీలకపాత్రలు పోషించారు. ఈ సినిమాకి దేవీశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించాడు. కాగా మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ ఈ సినిమాతోనే స్టార్ట్ అయ్యింది.






## సెలబ్రిటీలను ఇంప్రెస్ చేస్తున్న మిస్టర్ అండ్ మిసెస్ పోలిశెట్టి

టాలీవుడ్‌తోపాటు డిఫరెంట్ ఇండస్ట్రీస్ నుంచి మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి మిస్టర్ శెట్టి.మిసెస్ శెట్టి . జాతిరత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి , అనుష్కా శెట్టి హీరోహీరోయిన్లుగా 7న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. నవీన్ పొలిశెట్టి అండ్ స్వీటీ స్టైల్‌లో సాగే ఫన్ ఎంటర్‌టైనర్‌గా సినీ జనాలతోపాటు సెలబ్రిటీలను ఇంప్రెస్ చేస్తోంది.

ఈ మూవీ స్పెషల్ సెలబ్రిటీ ప్రీమియర్ వేయగా.. ఇండస్ట్రీ నుంచి దేవీ శ్రీ ప్రసాద్‌తోపాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి అద్భుతంగా సాగే ఫన్ రైడ్ అని, బిగ్గెస్ట్ ఎంటర్‌టైనర్‌గా ఆఫ్ ది ఇయర్ అని అంటున్నారు డీఎస్పీ. మహేశ్ బాబు పీ డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవిని సైతం ఇంప్రెస్ చేసిందని తెలిసిందే.

విడుదలైన వెంటనే తొలి ప్రేక్షకుడిగా రివ్యూ కూడా ఇచ్చాడు చిరు. ఇక ఇప్పుడు రాక్‌స్టార్ రివ్యూతో సినిమాపై బజ్ మరింత పెరిగిపోతుంది

.జాతి రత్నాలు' కి రెట్టింపు ఎనర్జీని, వినోదాన్ని అందచేసిన నవీన్ పోలిశెట్టి, కొంచెం గ్యాప్ తర్వాత కనిపిస్తున్నా మరింత అందంగా, బ్యూటిఫుల్ గా వున్న మనందరి 'దేవసేన', అనుష్కశెట్టి ఈ చిత్రానికి ప్రాణం పోశారని చిరంజీవి చెప్పుకొచ్చాడు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. డిఫరెంట్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చి సోలో లైఫ్ లీడ్ చేసే మిస్టర్ పొలిశెట్టి, మిస్ పొలిశెట్టి మధ్య సాగిన ఫన్నీ ట్రాక్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నట్టు ఇప్పటివరకు వచ్చిన టాక్, రివ్యూస్ చెబుతున్నాయి. సినిమాపై టీజర్, ట్రైలర్, పాటలతో మంచి హైప్ క్రియేట్ చేశాడు డైరెక్టర్.

## గుండెపోటుతో కుప్పకూలిన మారిముత్తు

ఇటీవల వచ్చిన రజనీకాంత్ 'జైలర్'లో విలన్ పక్కన కీలక పాత్రలో నటించిన కోలీవుడ్ నటుడు, డైరెక్టర్ అయిన మారిముత్తు (58) శుక్రవారం గుండెపోటుతో కన్నుమూశారు. ఓ టీవీ సీరియల్‌కు డబ్బింగ్ చెబుతూ.. ఆయన సడెన్‌గా కుప్పకూలిపోయినట్లుగా తెలుస్తోంది. వెంటనే అక్కడున్న సిబ్బంది ఆస్పత్రికి తరలించగా అప్పటికే మారిముత్తు కన్నుమూసినట్లుగా వైద్యులు గుర్తించారని సమాచారం.మారిముత్తు ప్రస్తుతం చేస్తున్న 'ఎథిర్ నీచెల్' అనే టీవీ సీరియల్‌కు డబ్బింగ్ చెప్పడానికి శుక్రవారం ఉదయం డబ్బింగ్ స్టూడియోకు వచ్చారని, డబ్బింగ్ చెబుతూనే గుండెపోటుతో కుప్పకూలిపోయారని.. డబ్బింగ్ స్టూడియో సిబ్బంది చెబుతున్నారు. జి. మారిముత్తు ఇప్పటి వరకు వందకుపైగా సినిమాల్లో నటించారు. కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, విలన్‌గా ఇలా అనేక రకాల పాత్రలలో ప్రేక్షకులని అలరించారు. అజిత్ హీరోగా ఎస్‌జే సూర్య దర్శకత్వంలో తెరకెక్కిన 'వాలి'సినిమాతో నటుడిగా అరంగేట్రం చేసిన మారిముత్తు.. రీసెంట్‌గా వచ్చిన రజనీకాంత్ 'జైలర్' సినిమాలో విలన్‌కు నమ్మినబంటు పాత్రలో కనిపించారు. ప్రస్తుతం ఆయన కమల్‌హాసన్ 'ఇండియన్ 2'లోనూ నటిస్తున్నట్లుగా తెలుస్తోంది. మారిముత్తు స్వతహాగా దర్శకుడు కూడా కావడంతో నటుడిగా మంచి గుర్తింపును పొందుతున్నారు. కోలీవుడ్ డైరెక్టర్స్ ఆయన కోసం ప్రత్యేకంగా పాత్రలు క్రియేట్ చేస్తున్నారంటే.. మారిముత్తు నటనకున్న క్రేజ్ ఎలాంటిదో తెలుసుకోవచ్చు.

# కనకదుర్గ చిట్ ఫండ్స్ భూలీలలు




- చిట్టి వేస్తే డబ్బులకు బదులు భూమి ఇస్తామని స్పష్టం
- ఖాతాదారుల డబ్బులన్నీ రియల్ ఎస్టేట్ లో పెట్టిన కంపెనీ
- వరంగల్ కేంద్రంగా తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో బ్రాంచీలు

**వరంగల్ (ప్రశ్న న్యూస్)** అదో చిట్ ఫండ్ కంపెనీ. ఖతాదారులు కట్టిన చిట్టికి డబ్బులు చెల్లించకుండా భూమి మాత్రమే ఇస్తామని మోసం చేసే సంస్థ. ఆ కంపెనీ పేరే కనకదుర్గ చిట్ ఫండ్స్. దీనికి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బ్రాంచీలు ఉన్నాయి. ఖాతాదారులు నెలంతా కష్టపడి, చెమటోడ్చి తమ అవసరాలకు సరిపోకపోయినా చిట్టి డబ్బులు మాత్రం టైముకు చెల్లిస్తారు. ఎమర్జెన్సీ వైద్య చికిత్సల కోసమో, కుమార్తె పెళ్లి కోసమో, పిల్లల చదువులకోసమో ఇలా రకరకాలుగా చిట్టీలు వేస్తుంటారు జనం.

తీరా చిట్టి వేసుకుని లిఫ్ట్ చేసే సమయం వచ్చాక సిబ్బంది, యాజమాన్యం మాట మారుస్తారు. డబ్బులకు బదులు భూమి తీసుకోవాలని అడుగుతారు. గట్టిగా అడిగితే డబ్బంతా రియల్ ఎస్టేట్ కంపెనీలో పెట్టుబడిగా పెట్టాం. మీకు డబ్బులు కావాలంటే ఒక ఏడాగి ఓపికపట్టండి. అప్పుడు 1 శాతం వడ్డీతో అమౌంట్ చెల్లిస్తాం అని నమ్మబలుకుతారు. చివరకు డబ్బు ఇవ్వకుండా చాకచక్యంగా మాట్లాడి ఖాతాదారులను బోల్తా కొట్టిస్తారు.

### ఎవరికి ఫిర్యాదు చేసినా పట్టించుకోరు..

కనక దుర్గ బ్రాంచ్ సిబ్బంది అడిగితే మాకేం తెలియదు అంతా మేనేజర్ బాధ్యత అంటారు. మేనేజర్ ను అడిగితే జోనల్ మేనేజర్, రీజనల్ కోఆర్డినేటర్లదే బాధ్యత అని అంటారు. ఇలా ఎవరికీ సమస్య చెప్పినా, చిట్టి డబ్బులు చెల్లించాలని కోరినా చెప్పేది ఒక్కటే. భూమి తీసుకోవాలని అడుతుంటారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ వ్యక్తి క్యాన్సర్ బాధితుడు. వైద్య ఖర్చులకు చాలా డబ్బు అవసరం పడుతుందని భావించి కనకదుర్గ చిట్ ఫండ్ లో చిట్టి వేశారు. 5 లక్షల చిట్టిని ఎత్తుకునేందుకు ప్రయత్నించగా అందుకు బదులుగా భూమి మాత్రమే ఇవ్వగలమని సంస్థ యామాన్యం స్పష్టం చేసింది. ఇప్పుడు డబ్బు లేనిదే తనకు చికిత్స కుదరదని తెలిసిన బాధితుడు లబోదిబోమని గుండెల్లో రోధిస్తున్నారు. దీనికి కారణం సదరు చిట్ ఫండ్ మేనేజ్ మెంట్ అని బాధితులు వాపోతున్నారు. తొలుత ఖతాదారులకు తమ దగ్గర చిట్ వేయాలని చెప్పి ఏజెంట్లతో ఫోన్లు చేయిస్తారు. పదే పదే చిట్ తీసుకోవాలని ఒత్తిడి చేస్తారు. నెలా నెలా చిట్టి డబ్బులు సమయానికల్లా ఠంచనుగా కట్టించుకుంటారు. తీరా టర్మ్ దగ్గర పడ్డాక, చిట్టి ఎత్తుకోవాలన్న ఆలోచన ఖాతాదారుడికి వస్తే, చిట్ ఫండ్ సంస్థలో నుంచి కొందరిని ఖాతాదారులుగా చూపించి వేలం పాటలో వారికే చిట్టి వచ్చినట్లు ప్రకటిస్తారు. బయట వారికి ఎట్టిపరిస్థితుల్లోనూ చిట్టి రానివ్వరు. దీంతో ఆఖరున చిట్టి ఎత్తుకునే సమయంలో నానాయాగీ చేస్తారు. రేపు రాపో, మాపు రాపో అని వాయిదాల పర్వం కొనసాగిస్తారు. ఫలితంగా ఖాతాదారుల సహనాన్ని, వారి సమయాన్ని, డబ్బును వృథా చేస్తారు.

### హెడ్ ఆఫీస్ :

**హన్మకొండ, సరస్వతినగర్**

**కనకదుర్గ చిట్ ఫండ్ బ్రాంచీలు..**

హన్మకొండ, వరంగల్, కాజీపేట, కాజీపేట-2 మహబూబాబాద్, భూపాలపల్లి, హుజురాబాద్, కరీంనగర్, జమ్మికుంట, గోదావరిఖని (ఎన్టీపీసీ), జనగాం, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, రాంపూర్, కొత్తగూడెం, ఆదిలాబాద్, ఖమ్మం, ఆర్మూర్, సిద్దిపేట, భగత్ నగర్, కామారెడ్డి, భైంసా, మెదక్, వికారాబాద్, జహీరాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్-2, వరంగల్-2, మంచిర్యాల, సిరిసిల్ల, షాద్ నగర్ ప్రాంతాల్లో ఈ సంస్థకు బ్రాంచీలున్నాయి.

**హైదరాబాద్ బ్రాంచీలు : కూకట్ పల్లి, ఉప్పల్, హబ్సిగూడ, ఆర్సీపురం**

### జిల్లా కలెక్టర్, సీపీ కలగజేసుకోవాలి : బాధితులు



ఈ చిట్టిల బాగోతానికి కనకదుర్గ చిట్ ఫండ్స్ సంస్థ ఛైర్మన్ తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సమ్మిరెడ్డి సమాధానం చెప్పాలని ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే ఖాతాదారుల డబ్బును వెనక్కి ఇచ్చేయాలని, తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు. వెంటనే ఈ విషయంపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ కలగజేసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని అర్థిస్తున్నారు.

# రోడ్లపై చెత్త, చెట్ల కొమ్మలు వెంటనే తొలగించండి: కార్పొరేటర్ శ్రవణ్

- శానిటేషన్ పై అశ్రద్ధ వద్దు అధికారులు పర్యవేక్షణ చేయాలి
- రోడ్డు పూర్తిస్థాయిలో శుభ్రం చేసి చెత్తను తొలగించండి





**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి డివిజన్ లో శానిటేషన్ పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని ప్రజల సమస్యలపై అధికారులు సిబ్బంది స్పందించడం లేదని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వార్డ్ ఆఫీస్, ఇందిర మహిళా భవన్ లో సానిటరీ సిబ్బంది తో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ ప్రజల నుండి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిచాలని సిబ్బందికి సూచించారు. చాలా చోట్ల చెట్ల కొమ్మలు ఎత్తడం లేదని, చెత్తకుప్పలు పూర్తిస్థాయిలో తొలగించడం లేదని, రోడ్లు పూర్తిస్థాయిలో పూడ్చడం చేయడం లేదని రాంకీ సిబ్బంది తో సమన్వయము చేసుకొని వెంటనే ఎత్తాలని సిబ్బందికి సూచించారు లేని పక్షంలో జిహెచ్ఎంసి కమిషనర్ ను కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఎం ఓ హెచ్ వెంకట్ రవణ, సానిటర్ సూపర్వైజర్లు లు, ఎస్ ఎఫ్ ఏ లు వెంకటేష్, గిరి, వసంత, ఊర్మిళ, బాలమణి పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో నిబంధనలు యధాతథం

- స్పష్టం చేసిన తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఈ ఏడాది వినాయక చవితి వేడుకల్లోనూ అవే ఉత్తర్వులు కొనసాగుతాయని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నిబంధనల మేరకే నిమజ్జన్నం సాగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయొద్దని గతేడాది తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. పీఓపీ విగ్రహాలను తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొలనుల్లోనే నిమజ్జనం చేయాలని గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు ఇంకా అమల్లోనే ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది. పీఓపీతో తయారు చేసిన విగ్రహాలపై నిషేధం ఎత్తివేయాలని తయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. మరోవైపు గతేడాది కోర్టు జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించి హుస్సేన్ సాగర్‌లో పీఓపీతో తయారు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారని న్యాయవాది వేణుమాధవ్ కోర్టు దఅష్టికి తీసుకెళ్లారు. ఆధారాలతో కోర్టు ధిక్కరణ పిటిషన్ వేస్తే తగిన చర్యలు తీసుకుంటామని ధర్మాసనం పేర్కొంది. పీఓపీ విగ్రహాల తయారీపై నిషేధం ఎత్తివేయాలన్న పిటిషన్‌పై విచారణ సెప్టెంబరు 25కి వాయిదా వేసింది.

# బాలుర వసతి గృహం సమస్యను పట్టించుకొనే వారే లేరా

- ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహం అంటే ఎందుకు చిన్న చూపు
- వెంటనే రెగ్యులర్ వార్డెన్ ను నియమించాలని విద్యార్థుల డిమాండ్
- పశువులకు నిలయంగా ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహం










**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** నంద్యాల జిల్లా సున్నిపెంట లోని ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహం సమస్యను పట్టించుకొనే వారే లేరా అని ఎస్ఎఫ్ఐ శ్రీశైలం మండల అధ్యక్ష కార్యదర్శులు ఫేక్ వలి , జయంత్ ప్రశ్నించారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన బాలరవసతిగృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ అక్కడ ఉండే విద్యార్థులు అనేక సమస్యల వలయంలో ఉన్నారని కనీస వసతులు లేక ఇబ్బందిలో కాలం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతిగృహం చుట్టూ ప్రహరీ గోడ ఉన్న గేట్లు లేకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని వాటికి సంబంధించిన నిధులు వచ్చిన ప్రజా ప్రతినిధులు అధికారులు ఏకమై మాయమైపోయాయని వాటి నిధులు ఏం చేశారని ప్రశ్నించారు. వసతి గృహానికి రహదారి ఏర్పాటు కోసం నిధులు వచ్చాయని అవి ఎవరు వాడుకున్నారో ఏమయ్యాయో తెలియచేయాలన్నారు. అదేవిధంగా రెగ్యులర్ వార్డెన్ లేక ఇన్చార్జ్ నియమించారని ఆయన కిలోమీటర్ల దూరం నుంచి రావాలంటే సమస్యగా మారిందని అసలు ఎక్కడికి రావడం లేదని విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడంలేదని ఇక్కడ ఉండే విద్యార్థులు పరిస్థితి పట్టించుకునే వారే లేరని తెలియజేశారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేక ఇష్టానుసారంగా ఇన్చార్జి వార్డెన్ వ్యవహరిస్తున్నారు అని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న 3:00 అప్పుడు భోజనం వండితే రాత్రి 7.గంటలకు విద్యార్థులు భోజనం చేయాల్సి వస్తుంది ఇదెక్కడి వింత అని ఎద్దేవా చేశారు. అదేవిధంగా ఆర్వో మినరల్ ప్లాంట్ ఉన్నా కూడా వినియోగించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. విద్యార్థులు త్రాగే నీటికి కూడా ఇబ్బంది పడడం బాధాకరంగా ఉందని వారన్నారు. విద్యార్థులకు మరుగుదొడ్లు సరిగ్గా లేవని ఉన్నా మరుగుదొడ్లకు డోర్ లు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్షల నిధులు వస్తున్న వాటిని అధికారులు ప్రజాప్రతినిధులు అప్పలంగా మింగడం తప్ప అభివృద్ధికి వినియోగించడం లేదన్నారు. అదేవిధంగా హాస్టల్ ఆవరణం పశువులకు నిలయంగా మారుతోంది. బయట వ్యక్తులు ఇష్టానుసారంగా రావడం, పోవడం జరుగుతుంది. వెంటనే గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించి హాస్టల్ కి రెగ్యులర్ వార్డెన్ ఏర్పాటు చేయాలి, గేటు ఏర్పాటు చేయాలి, సిసి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించేంత వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండల నాయకులు రాజు దివాకర్ పాల్గొన్నారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588